

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 4 | జనవరి | 2026 | పేజీలు : 22


# భక్తులను ఆకట్టుకునే విధంగా సహజ సిద్ధ ప్రకృతి వనం తీర్చిదిద్దాలి

ల్యాండ్ స్కేపింగ్ సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



2లో



# మున్సిపల్ సందడి



ఎన్నికలకు సన్నద్ధమవుతున్న పార్టీలు

ప్రారంభమైన ఆశావహుల పర్యటనలు

పార్టీ పెద్దల కంట పడేందుకు తాపత్రయం

ఎవరికి వారే తాపత్రయం

**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జనవరి 3, మేజర్ న్యూస్:** పంచాయతీ ముగిసింది. ఇక పట్టణ పోరు వచ్చేస్తోంది. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఓటరు ముసాయిదా జాబితా రావడంతో రాజకీయాలు పల్లె నుంచి పట్టణానికి చేరాయి. ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా సిద్ధం చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది మిగతా 2లో..

# రేయింబవళ్లు యూరియా కష్టాలు



2లో

వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం..

రైతుల పాలిట శాపం

జిల్లా కలెక్టర్ ప్రకటిస్తున్న... క్షేత్రస్థాయిలో మారని తీరు

## గీసుగొండ జాతరకు వేళాయె



3లో

పొగమంచు కారణంగా రాత్రి, తెల్లవారుజామున ప్రయాణాలు చేయకండి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్








## ఓసి త్రీ బాంబ్ బ్లాస్టింగ్ తో కూలిన గోడలు



7లో

పరశురాం పల్లిలో తప్పిన ప్రమాదం

ఇల్లు ధ్వంసం

ఇంటిని పరిశీలించిన సర్పంచ్ సాంబయ్య యాదవ్



## భక్తులను ఆకట్టుకునే విధంగా సహజ సిద్ధ ప్రకృతి వనం తీర్చిదిద్దాలి

తాడ్వాయి జనవరి 03మేజర్ న్యూస్ సూర్య : సమ్మక్క సారలమ్మ మేడారం జాతర ఆలయ పరిసరాలలో ల్యాండ్ స్కేపింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.శనివారం సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర ఆలయ పునరుద్ధరణ పనులు,ల్యాండ్ స్కేపింగ్ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్.,డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆలయ పరిసరాలలో ల్యాండ్ స్కేపింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, భక్తులను ఆకట్టుకునే విధంగా సహజ సిద్ధ ప్రకృతి వనంలా ఉండే విధంగా తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆలయ ప్రాంగణంలో ప్రాకారపు రాతి స్తంభాలపై బ్రాకెట్స్ లను, ప్రధాన ఆర్చి రాతి స్తంభాలపై పిటి బీమ్స్ వెంటనే అమర్చాలని అన్నారు. జాతర సమీపిస్తున్న తరుణంలో నిర్దేశించిన గడువులోపు పనులను పూర్తి చేయాలని, వనదేవతల సందర్శనార్థం వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతుందని , ఆలయ ప్రాంగణ పరిసరాలలో , జంపన్న వాగు ,ఆర్టీసీ బస్ స్టాండ్ లలో ఎప్పటికప్పుడు వ్యర్థాల సేకరణ, పరిశుద్య పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటయ్య,దేవాదాయ శాఖ అధికారి వీరస్వామి,ఎఫ్ డి ఓ రమేష్, తాహసిల్దార్ సురేష్ బాబు ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గీసుగొండ జాతరకు వేళాయె

గీసుగొండ జనవరి 03 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ జిల్లా గీసుగొండ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.రాత్రివేళ దేవాలయ గోపురం,ఆవరణం, పరిసర ప్రాంతాలు రంగు రంగుల విద్యుత్ దీపాల కాంతుల్లో విరాజిల్లుతున్నాయి. గీసుగొండ సీఐ డి.విశ్వేశ్వర్,సర్పంచ్ వీరగోని రాజకుమార్, పలువురు ప్రజా ప్రతినిధులు గుట్టపై కొలువుదీరిన లక్ష్మి నరసింహస్వామిని దర్శించుకున్నారు.జాతరకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ ఏనుగుల సాంబరెడ్డి తెలిపారు.

## పొగమంచు కారణంగా రాత్రి, తెల్లవారుజామున ప్రయాణాలు చేయకండి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ, జనవరి 3, మేజర్ న్యూస్ సూర్య: వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరగటంతో వీలైనంత వాహనదారులు రాత్రి, తెల్లవారుజామున ప్రయాణాలు చేయద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రజలకు సూచించారు.వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరగడం కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో ప్రజలను వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రకటన చేస్తూ రాత్రి, తెల్లవారుజామున దట్టమైన పొగమంచు కారణంగా రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు, పాదాచారులను గుర్తించడం, వీక్షించే సామర్థ్యం తక్కువుగా ఉంటుందని తెలిపారు. ఈ సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశాలు ఉన్నందున, ప్రజలు అత్యవసరమైతే తప్ప ఈ సమయాల్లో ప్రయాణాలను మానుకోవాలని సీపీ ప్రజలకు సూచించారు. పొగమంచు ఎక్కువగా ఉండే సమయంలో వాహనాలు నడుపుతున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సీపీ పేర్కొంటూ వాహనాలను వేగంగా నడపొద్దని, వాహనదారులు శ్రద్ధతో, నిదానంగా ప్రయాణించాలని, తక్కువ వీక్షించే సామర్థ్యం కారణంగా ఇతర వాహనాలు, పాదచారులు, మలుపులు, రోడ్డు విభాగాలు సరిగా కనిపించక ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున హెడ్లైట్లను లో బీమ్లో ఉంచి, ఫాగ్ లైట్లను వాడాలని సూచించారు.అత్యవసర సమయాల్లో ప్రయాణం తప్పనిసరి అయితే వాహనాల స్థితిని ముందుగానే తనిఖీ చేసుకోవంతో పాటు ముఖ్యంగా బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగా ఉన్నాయో లేదో సరి చూసుకోవాలని తెలిపారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, ఆకస్మికంగా ఓవర్టేక్ చేయడం, ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించడం వంటి ప్రమాదకరమైన చర్యలకు పాల్పడవద్దని పేర్కొన్నారు. పోలీసుల సూచనలతో పాటు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనదారులు వారి గమ్యస్థానాలకు క్షేమంగా చేరుకోవడమే వరంగల్ పోలీస్ కమిషనరేట్ ప్రధాన లక్ష్యమని సీపీ వెల్లడించారు.

# మున్సిపల్ సందడి

మొదటి పేజీ తరువాయి..

ఇప్పటికే ఆయా మున్సి పాలిటీ ల్లోని అధికారులు వార్డుల వారీగా ఉన్న ఓటర్ల జాబితాను సిద్ధం చేశారు. మున్సిపల్ కార్యాలయాల్లో డ్రాఫ్ట్ పబ్లికేషన్ ప్రకటించారు. సంక్రాంతి తరువాత నోటిఫికేషన్ వెలువడే ఆవకాశం ఉండడం తో మున్సిపాలిటీలలో ఎన్నికల జోష్ కనిపిస్తోంది. మున్సిపల్ పరిధిలో ఆశావహుల సందడి నెలకొంది. నిన్నటి వరకు పల్లె పోరు కారణంగా పట్టణాలలో మౌనంగా ఉన్న రాజకీయ నాయకులు, కార్యకర్తలు ఇప్పుడు రంగంలోకి దిగుతున్నారు. దీంతో పురపోరులో ఎలా గెలువాలన్న వ్యూహాలను పార్టీలు పదును పెడుతున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఒక్కో చోట రాజకీయంగా ఒక్కోలా ఉంది. ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజేపిలకు మున్సిపల్ ఎన్నికలు పరీక్షగా కనిపిస్తున్నాయి. గెలిచి తీరాల్సిందే అన్న తరహాలో అధిష్టానాలు ఒత్తిడి పెంచుతున్నాయి. ఈ క్రమంలో ఉమ్మడి జిల్లాలో ప్రధాన పార్టీలు చర్చలు మొదలు పెట్టాయి.

### సన్నద్ధమవుతున్న పార్టీలు...

మున్సిపల్ పోరుకు పార్టీలు సన్నద్ధమవుతున్నాయి. మున్సిపల్ ఎన్నికల్లో పక్కా వ్యూహం తో ముందుకెళ్లాలని ప్లాన్ చేస్తున్నాయి. అధికార కాంగ్రెస్ తో పాటు బీఆర్ఎస్, బిజేపి మున్సి పల్ ఎన్నికలకు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. బల్దియాల్లో పాగా వేసేందుకు ఎలాంటి కార్యాచరణ చేపట్టాలనే పక్కా ప్లాన్ రెడీ చేసుకుంటున్నట్లు తెలుస్తుంది. పంచాయతీ ఎన్నికల్లో అత్య ధిక స్థానాలు గెలిచి జోష్ మీద ఉన్న కాంగ్రెస్ మున్సిపల్ ఎన్నికల పైనా ధీమాగా ఉంది. గట్టి పోటీ ఇచ్చిన బీఆర్ఎస్ కూడా మున్సిపాలిటీ ల్లో తామేం తక్కువ కాదన్నట్లు వ్యూ హాలకు పదును పెడుతోంది. ఇక బిజేపి పంచాయతీ ఎన్నికల్లో ఊహించిన దాని కన్నా ఎక్కువ బలం పెంచుకుని మున్సిపాలిటీల పై కన్నేసింది. మొత్తంగా ఉమ్మడి జిల్లాలో రాజకీయం రసవత్తంగా మారింది.




# రేయింబవళ్లు యూరియా కష్టాలు

### వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం.. రైతుల పాలిట శాపం

### జిల్లా కలెక్టర్ ప్రకటిస్తున్న... క్షేత్రస్థాయిలో మారని తీరు

నెక్కొండ, జనవరి 3 మేజర్ న్యూస్ (సూర్య): సుబ్బి పెళ్లి వెంకి చావుకు వచ్చిందన్నట్లు తయారయింది అన్నదాతల పరిస్థితి. క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం రైతుల పాలిట శాపంగా మారుతుంది. జిల్లా కలెక్టర్ మొదలుకొని ఉన్నతాధికారులు పదే పదే యూరియా పంపిణీలో తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ సూచిస్తున్నప్పటికీ వాటిని పట్టించుకున్న దాఖలాలు లేవు. ముఖ్యంగా నెక్కొండ మండలంలో నాలుగైదు రోజులుగా యూరియా పంపిణీలో రైతుల కష్టాలు రెట్టింపు అయ్యాయి. నెక్కొండ మండల వ్యవసాయ అధికారి అనారోగ్యంతో సెలవులో వెళ్లినట్లు సమాచారం ఉండగా మండల విస్తరణ అధికారుల తీరు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు తయారయింది. నెక్కొండ మండలానికి ఇన్చార్జిగా మరో వ్యవసాయ అధికారిని నియమించినట్లు చెబుతున్న ఆ సమాచారం రైతులకు ,రైతు సంఘాల ప్రతినిధులకు తెలియడం లేదు. రైతులు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై ఎవరికి మొరపెట్టుకోవాలో తెలియక అవస్థలు పడుతున్నారు. మండల వ్యవసాయ అధికారి అందుబాటులో లేకపోవడంతో ఏఈవోలు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. మండలంలోని ఏ గ్రామంలో ఎప్పుడు యూరియా పంపిణీ జరుగుతుందో సమాచారం రైతులకు చివరి క్షణం దాకా తెలియడం లేదు. ఏఈఓ లు కొందరికే తమకు అందుబాటులో ఉంటున్న వారికే సమాచారం ఇచ్చే చేతులు దులుపుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి. యూరియా పంపిణీ సమాచారం తెలియక మండలంలోని గ్రామాల్లో రైతులు సంబంధిత గ్రామపంచాయతీ కార్యాలయాలు సొసైటీలు హై స్కూల్ వద్దకు ఉదయమే వెళ్లి వెనుతిరిగి వస్తున్నారు. ఇలా ఒకటి రెండు రోజులు తీసి వెళ్లి వచ్చాక ఎప్పుడు వస్తుందో



తెలియక మిన్నుకుంటుంటే తీరా యూరియా వచ్చిన సమాచారం కొందరికి తెలిసిపోయి లైన్లలో చేరి యూరియా తీసుకెళుతున్నారు. సమాచారం తెలిసి తమ వెళ్లేసరికి టోకెన్ల పంపిణీ అయిపోతున్నదని, ఈ విషయమై వ్యవసాయ అధికారులను ప్రశ్నిస్తున్న నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని పలువురు రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూరియా పంపిణీ పారదర్శకంగా జరుగుతున్నదని ప్రకటనలు వస్తున్నప్పటికీ, ఈ ప్రక్రియ అంతా గోప్యంగానే జరుగుతుంది. గ్రామాల్లో పలుకుబడి వెలిగిన రైతులు ఏఈఓలను మజ్జిగ చేసుకుని తమ పని ఒడ్డెక్కించుకుంటున్నారని ఎలాంటి పరిచయం లేని వారికి మొండి చేయి చూపిస్తున్నారని వాపోతున్నారు. జిల్లా కలెక్టర్ నెక్కొండ మండలంలోని సూరిపల్లిలో పర్యటించినప్పుడు రైతుల అవస్థలను దృష్టిలో పెట్టుకొని అధికారులు వ్యవహరించాలని పలు సూచనలు చేశారు. అయినప్పటికీ మరుసటి రోజే అక్కడ ఉన్నటువంటి సొసైటీ సిబ్బంది ఏమాత్రం కలెక్టర్ సూచనలను పరిగణలోకి తీసుకోలేదు. కలెక్టర్ పర్యటన సందర్భంగా రెండు లైన్లను ఏర్పాటు చేసి టోకెన్లు ఇచ్చిన సొసైటీ, సీఈవో వ్యవసాయ శాఖ అధికారులు మరుసటి రోజు శనివారం ఒకే లైను ఏర్పాటు చేయడంతో అవస్థలు పడ్డారు. గజగజ వణికే చలిలో పొగ మంచులు తెల్లవారుజాము నుంచే లైన్లలో నిలబడుతున్నప్పటికీ అవసరమైన యూరియా అందడం లేదని వాపోయారు. ఇప్పటికైనా రైతులకు ఏ గ్రామంలో ఏ సమయంలో యూరియా పంపిణీ చేస్తారు ముందస్తుగా సమాచారం అందించి ఆ మరుసటి రోజు పంపిణీ చేయాలని, ఈ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని రైతు వినియోగదారుల సంఘాలు, ప్రజా సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు.



# ముందస్తుగా యూరియా
# నిల్వలు సిద్ధం చేయాలి




**రైతులకు సరిపడా యూరియా అందించాలి**

**16వ డివిజన్ కార్పొరేటర్ - సుంకరి మనీషా శివకుమార్**

**యూరియా బస్తా కోసం క్యూ లైన్లో నిలబడ్డ కార్పొరేటర్**



గీసుగొండ జనవరి 03 మేజర్ న్యూస్ (సూర్య)ఎకరానికి ఒక యూరియా బస్తా కోసం తెల్లవారు జామున నాలుగు గంటల నుంచి రైతులు క్యూ లైన్లలో నిలబడాల్సిన దుస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని రైతుల సమస్యలను సీరియస్గా పరిగణలోకి తీసుకొని,రైతులకు సరిపడా యూరియా తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు.గత కేసీఆర్ ప్రభుత్వ పాలనలో ఎప్పుడూ లేని యూరియా కొరత సమస్య గత రెండు సంవత్సరాలుగా ఎందుకు ఏర్పడిందని ప్రశ్నించారు. ముందస్తుగా అవసరాలను అంచనా వేసి యూరియా నిల్వలు సిద్ధం చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.వ్యవసాయ కాలానికి ముందే ప్రణాళికలు రూపొందించి, యూరియా సరఫరా సజావుగా ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి,ముందస్తుగా యూరియా నిల్వలను ఏర్పాటు చేసి,రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరిపడా యూరియా అందించాలని కార్పొరేటర్ ప్రభుత్వాన్ని గట్టిగా కోరారు. ఇక ముందు గ్రామానికి రావాల్సిన యూరియా లోడ్ వంచనగిరి నుండి కాకుండా ధర్మారం లోనే పంచే ఏర్పాట్లు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.స్వయంగా క్యూ లైన్లో నిలబడి రైతుల కష్టాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు.



## నిర్దేశించిన గడువులోపు

## నాణ్యమైన బియ్యాన్ని అప్పగించాలి

**జిల్లాఅదనపు కలెక్టర్ బెన్ షాలోమ్**



స్టేషన్ ఘనపూర్,జనవరి 03,మేజర్ న్యూస్(సూర్య): 2025–26 ఖరీఫ్ సీజన్కు సంబంధించి కస్టమ్ మిల్లుడ్ రైస్ (సీఎంఆర్) సేకరణ ప్రక్రియను స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులోని గోదాంలో జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ బెన్ షాలోమ్శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నుండి సేకరించిన ధాన్యాన్ని వెంటనే మిల్లింగ్ చేసి, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా నాణ్యమైన బియ్యాన్ని (సీఎం ఆర్) సివిల్ సప్లైస్ కార్పొరేషన్కు అప్పగించాలని మిల్లర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డవో డిఎస్ వెంకన్న,మార్కెట్ ఛైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి తహశీల్దార్ వెంకటేశ్వర్లు, డిటీలు,ఎస్డబ్ల్యుసి మేనేజర్, రైస్ మిల్లర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని మరిచిన అధికారపక్షం, ప్రతిపక్షం

# విగ్రహాల ఎదుట ఆరోపణలు

**మంథని అభివృద్ధిపై కాంగ్రెస్, బి ఆర్ ఎస్ నాయకులు**

**శ్వేత పత్రం విడుదల చేయాలి**

**ఒకరు 40 , మరొకరు 10 సంవత్సరాలు**

**అధికారం ఉండి రాజభవనాలు కట్టుకున్నారు**

**పేరుకే ఏఎంసీ కార్యాలయం**

**ఏఎన్ఆర్ ను ఏటీఎంగా వాడుకుంటున్నారు**

**మంత్రి నా ఇంటి స్థలాన్ని కబ్జా చేశారు**

**బిజెపి నాయకులు చల్ల నారాయణరెడ్డి**



కాటారం, జనవరి 03, మేజర్ సూర్య న్యూస్: మంథని నియోజక వర్గం లో కాంగ్రెస్, టిఆర్ఎస్ నాయకులు విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకోవడం తప్ప అభివృద్ధి పై మాట్లాడడం దాస్య లేదని బిజెపి రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో ఐదు మండ లాల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్ల నారాయ ణరెడ్డి మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలోని ప్రజలను ఓట్లు వేసే యం త్రాలుగా మంత్రి శ్రీధర్ బాబు చూస్తున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యల ను గాలికి వదిలేసారని పేర్కొన్నారు. ఒకరు 40, మరొకరు 10 సంవ త్సరాలు అధికారంలో ఉండి మంథని నియోజకవర్గం అభివృద్ధిపై శ్వేతా పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలో ఉంటూ మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు కాంట్రాక్టర్ల బెదిరించి రాజభవనాలు కట్టుకున్నట్లు ఆరోపించారు. ఒకరు 900 కోట్లు సంపాదిస్తే, మరొకరు 90 వేల కోట్లు సంపాదించే పనిలో ఉన్నట్లు వారి పనులను చూస్తుంటే అర్థమవుతుందని అన్నారు. నియోజకవర్గంలో ఇసుక క్వారీలు ఉండడంతో ఎంతోమంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రమాదాలు బారిన పడినప్పుడు టిఎస్ఎండిసి ద్వారా 5 లక్షలతో సరి చేయడమే తప్ప, ప్రమాదం బారిన వారికి ఉద్యోగాలు ఇప్పించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. అధికారంలోకి రాగానే ఇసుక క్వారీలు బందు చేస్తానన్న మంత్రి ఎందుకు బందు చేయడం లేదని విమర్శించారు. అధికారంలో ఉన్న నాయకులు బినామీ పేర్లతో ఇసుక దందా చేస్తున్నారని విమర్శించారు. ఇసుక కోసమే అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు పని చేస్తున్నట్లు ఆరోపించారు. చెక్ డ్యాములు నాణ్యత లేకపోవడంతో తెగిపోయాయని విమర్శించారు. మల్హార్ మండలంలోని ఏఎమ్ఆర్ ఓపెన్ కాస్టును నాయకులు ఏటీఎంలో వాడుకుంటున్నారని ఆరోపించారు. లోకల్ వ్యక్తులను లేబర్లుగా, బయట వ్యక్తులను ఆఫీసర్లుగా ఈ ప్రాంత నాయకులు ఏర్పాటు చేశారని. ఈ ప్రాంత యువకులకు ఉపాధి కల్పించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. ముఖ్యమంత్రి తర్వాత ముఖ్యమంత్రి అని చెప్పుకునే మంత్రి శ్రీధర్ బాబు సొంత మండలంలో బస్టాండు లేక ఐదు మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. పక్క నియోజకవర్గాలైన చెన్నూరు, పెద్దపల్లి, భూపాలపల్లి నియోజకవర్గాలలో వంద పడకల ఆసుపత్రులు ఉన్నాయని, కానీ మంథని నియోజక వర్గంలో కనీసం వంద పడకల ఆస్పత్రి లేకపోవడం ఆయన అభివృద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. యువత కోసం క్రీడ మైదానాలను ఏర్పాటు చేయాలని అన్నారు. మంథని నియోజక వర్గంలోని కమాన్పూర్, కాటారం వ్యవసాయ మార్కెట్లను ఏర్పాటుచేసిన నాయకులు మార్కెట్లలో ఎందుకు కొనుగోలు చేయడం లేదు అని విమర్శించారు. ప్రోటోకాల్ కోసమే వ్యవసాయ మార్కెట్ కమిటీలు అన్నట్లు ఉందని ఆరోపించారు. సరస్వతి పుష్కరాలలో ప్రభుత్వం కేటాయించడం నిధులు కేవలం ప్లెక్సీల కొరకే అన్నట్లు ఉందని ఆరోపించారు. మంత్రి శ్రీధర్ బాబు ధన్వాడ గ్రామంలో ఇంటి స్థలాన్ని కబ్జా చేశారని ఆరోపించారు. పుష్కరాల నిధులపై ప్రభుత్వ విచారణ చేపట్టాలని కోరారు.రాబోయే ఎన్నికలలో బిజెపి పార్టీ తెలంగాణలో అధికారం వస్తుందని తెలిపారు. దీనికి నిదర్శనమే స్థానిక పంచాయతీలలో సర్పంచులుగా, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లుగా బిజెపి కార్యకర్తలు గెలిచినట్లు తెలిపారు.కాటారం మండల అధ్యక్షులు పాగె రంజిత్ కుమార్, మహాముత్తారం మేడిపల్లి పూర్ణ చందర్, మలహార్ మండల అధ్యక్షులు బండ శ్రీకాంత్, జిల్లా నాయకులు బోమ్మన భాస్కర్ రెడ్డి,కన్నెబోయిన ఐలయ్య యాదవ్,డోలి అర్జయ్య డాక్టర్ రఫీ, గంట అంకయ్య, చీర్ల అశోక్ రెడ్డి,శ్రీధర్, జిలేష్, సురేష్, తిరుపతి,తోడే వీర రెడ్డి, చీర్ల, బాపు రెడ్డి, చల్ల రాజేశం రవీంద్ర చారి, నిఖిల్, గంట మహేష్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

పుట్టుకతోనే చూపును కోల్పోయిన వారు కళ్ళతో ప్రపంచాన్ని చూడలేక అంధకారంలో ఉంటూ సమాజంలో గుర్తింపు పొందలేక నిరాదరణకు గురవుతున్నారు.అలాంటి వారి కోసం చిన్నతనంలో కంటి చూపు కోల్పోయిన సర్ లూయిస్ బ్రెయిలీ ప్రత్యేకంగా లిపిని రూపొందించి అంధుల ఆరాధ్య దైవంగా నిలిచారు.ఆయన జయంతిని జనవరి 4న అంతర్జాతీయ అంధుల దినోత్సవంగా నిర్వహిస్తున్నారు.బ్రెయిలీ లిపినీ స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో రాణిస్తున్న అటెండర్ రాజ్ కుమార్ పై సూర్య ప్రత్యేక కథనం...

**చెవులే కళ్లు.. శబ్దాలే మార్గం**
**చదరంగంలో చలాకి**
**క్యారమ్స్లో ఖలేజా**

**కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న రాజ్ కుమార్**

**గీసుగొండ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో అటెండర్ గా విధులు**

**నేడు అంతర్జాతీయ అంధుల దినోత్సవం**



# చూపు లేకున్న చీకటిని జయించాడు

**గీసుగొండ జనవరి 03 మేజర్ న్యూస్ (సూర్య):** చూపులేకున్న మనోనేత్రంతో సమర్ధ వంతంగా విధులు నిర్వహిస్తూ అందరితో శభాష్ అనిపించుకుంటున్నారు గీసుగొండ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న ములుకుంట్ల రాజ్ కుమార్.. ..వివరాల్లోకి వెళ్తే...గీసుగొండ మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో అటెండర్ గా పని చేస్తున్న రాజ్ కుమార్ చిన్నతనం నుంచే కళ్లు కనిపించడం లేదు.వరంగల్ జిల్లా గీసుగొండ మండలం మొగిలిచర్ల గ్రామానికి చెందిన ములుకుంట్ల ధనలక్ష్మి, మల్లేశం దంపతులకు నలుగురు సంతానం.వీరికి ముగ్గురు కుమార్తెలు, కుమారుడు,మగ బిడ్డ పుట్టినందుకు ఆ తల్లిదండ్రులు సంతోషిం చినా విధి వెక్కిరిం చింది.రాజ్ కుమార్ కంటిలోపం ఏర్పడి చూపు లేకపోవడంతో అతని తల్లిదండ్రులు





విద్యాబుద్ధులు నేర్పించారు.కరీంనగర్ లో 4వ తరగతి నుంచి 10వ తరగతి,ఇంటర్ విద్యను పూర్తి చేసుకున్న రాజ్ కుమార్,వరంగల్ ఎల్బీ కాలేజీలో బీఏ పూర్తి చేశారు. 2003లో జులై లో





వికలాంగులు సాంఘిక సంక్షేమశాఖ ద్వారా ఉద్యోగానికి ఎంపికై బచ్చన్నపేట జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలకు అటెండర్ గా 18 సంవత్సరాలు విధులను నిర్వర్తించి... ప్రభుత్వం 317 జిఓ ద్వారా బదిలీ పై 2022 లో గీసుగొండ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలకు వచ్చారు.కంటిచూపు లేకపోయిన తన మనోనేత్రంతోనే సమయానికి పాఠశాల గదుల తాళాలు తీయడం, బడి గంట కొట్టడం,ప్రేయర్ మైక్ ఆన్ చేయడం,తరగతుల గదులకు విద్యార్థుల రిజిస్టర్,హాజరు పట్టిక సేకరించడం,జిరాక్స్ తీయడం,యస్ ఏ వన్ పరీక్ష పేపర్ లకు స్టాంపింగ్ చేయడం,రాజు కుమార్ పాఠశాలలో అటెండర్ సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తూ పలువురి మన్ననలు పొందుతున్నాడు.విధులను దైవంగా భావిస్తూ నిత్యం పాఠశాలకు వస్తూ గ్రామ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ.. అంధత్వమే ఆత్మ విశ్వాసంగా ముందుకు వెళ్తూ తన చెస్ క్యారమ్ ఆటలతో కూడా ప్రథమ బహుమతులు పొందారు.అంతే కాకుండా ఇప్పటికి 5సార్లు రక్తదానం చేసి తన సేవా స్ఫూర్తి చాటుకున్నారు.2024 జనవరి 26న వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా ఉత్తమ అటెండర్ గా ప్రశంశాపత్రాన్ని అందుకున్నారు.తన ప్రతిభ,పట్టుదలతో పలువురికి రాజ్ కుమార్ ఆదర్శంగా నిలుస్తున్నారు.కాగా పాఠశాలను సందర్శించిన క్రమంలో ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి,గీసుగొండ శ్రీమంతుడు పెగళ్లపాటి లక్ష్మీనారాయణ అటెండర్ రాజ్ కుమార్ ను ప్రత్యేకంగా అభినందించారు.





# ధీశాలి సావిత్రి బాయి పూలే



కెయూ ,జనవరి 03 మేజర్ న్యూస్ (సూర్య): మహిళా ఉద్యోగినులు తమ సంపూర్ణ శక్తి,సామర్థ్యాలను విశ్వవిద్యాలయ అభివృద్ధిలో వినియోగిస్తున్నారని జిల్లా కలెక్టర్ డా.సత్య శారద,కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి అన్నారు.విశ్వవిద్యాలయ సెంటర్ ఫర్ ఉమెన్ స్టడీస్ అండ్ ఎం పవర్మెంట్ సంచాలకులు డాక్టర్ దీపా జ్యోతి అధ్యక్షతన శనివారం విశ్వవిద్యాలయ సెనెట్ హాల్లో నిర్వహించిన మహిళా ఉపాధ్యాయినుల దినోత్సవ వేడుకలను ఆయన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సత్య శారద,వైస్ ఛాన్సలర్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ..సావిత్రిబాయి పూలే గొప్ప సామాజిక సంస్కర్త అని, ఆమె చేసిన త్యాగాలు అమూల్యమైనవని అన్నారు.మహిళల కృషి సమాజ నిర్మాణంలో కీలకమని, వ్యక్తిత్వ వికాసంలో తల్లి తొలి గురువని తెలిపారు. తరగతి గది నిర్వహణలో ఉపాధ్యాయుడు..ఉపాధ్యాయిని మధ్య సున్నితమైన కానీ ప్రభావవంతమైన తేడా ఉంటుందని పేర్కొన్నారు. ఆనాటి పరిస్థితుల్లో మహిళా విద్య ద్వారానే సాధికారత సాధ్యమని గుర్తించిన దూరదృష్టి గల మార్గదర్శి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు.నేటి మహిళా స్ఫూర్తికి ఆమెనే నాంది పలికారన్నారు.మహిళలు మానసికంగా, భావోద్వేగపరంగా ఎంతో బలమైనవారని అన్నారు. నేటి పురుషులు మహిళలకు సహకరిస్తుండటం అభినందనీయమని అన్నారు. మైత్రి, గార్గి వంటి మహనీయ మహిళలను అందించిన దేశం భారతదేశమని చెప్పారు. అదే కోవకు చెందిన మహిళామూర్తి




## విద్య ద్వారా చైతన్యం నింపిన వ్యక్తి సావిత్రిబాయి

## జిల్లా కలెక్టర్ - డా.సత్య శారద

## వైస్ ఛాన్సలర్ - ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి

## కేయూ లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి




సావిత్రిబాయి పూలే అని, జ్ఞానం కలిగిన మహిళతోనే గొప్ప సమాజం నిర్మితమవుతుందని స్పష్టం చేశారు. వివక్ష, అణిచివేత ఉన్న కాలంలో మహిళా విద్య ద్వారా చైతన్యం నింపిన వ్యక్తి సావిత్రిబాయి పూలే అని తెలిపారు. నేటి మహిళలు సాంకేతికతను అత్యుత్తమంగా వినియోగించుకోవాలని సూచించారు.అడ్డంకులను అధిగమించినప్పుడే విజయం సాధ్యమని, లోపాలను సరిదిద్దుకుంటూ క్షమాగుణంతో ముందుకు సాగాలని అన్నారు. బాలిక విద్య వల్ల సమాజంలో గణనీయమైన మార్పులు వచ్చాయని,విద్యార్థుల్లో ప్రేరణ కోసం 'స్ఫూర్తి' కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వెల్లడించారు.నేటి అధ్యాపకులపై గొప్ప బాధ్యత ఉందని,అధికారిణిగా అనేక సమస్యలను పరిష్కరించడం కూడా ఒక పెద్ద బాధ్యతేనని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో క్యాంపస్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. మమత మాట్లాడుతూ..21వ శతాబ్దపు మహిళ ఎంతో బలమైనదని అన్నారు.పాలక మండలి సభ్యురాలు బి.సుకుమారి మాట్లాడుతూ సంస్కరణలకు ఆద్యులు సావిత్రిబాయి పూలే అని తెలిపారు. డాక్టర్ బి. రమ మాట్లాడుతూ మహిళ బాధ్యతతో పాటు ఆమె శక్తి అపారమని అన్నారు. బి.సి. సెల్ సంచాలకులు డాక్టర్ బి. సతీష్ మాట్లాడుతూ ఈ శతాబ్దంలో మహిళలకు విస్తృత అవకాశాలు ఉన్నాయని చెప్పారు.సభకు అధ్యక్షత వహించిన మహిళా అధ్యయన కేంద్రం సంచాలకులు డాక్టర్ బి. దీపా జ్యోతి మాట్లాడుతూ.. జ్ఞానం అత్యంత శక్తివంతమైన ఆయుధం,మహిళలో ఆత్మవిశ్వాసమే సామాజిక సాధికారతకు సాధనం అని అన్నారు.ఈ సత్యాన్ని తన జీవితంతో నిరూపించిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే-భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు ధైర్యవంతమైన సామాజిక సంస్కర్త అని పేర్కొన్నారు. బాలికలకు మరియు అణగారిన వర్గాలకు విద్య నేరంగా భావించిన కాలంలో ఆమె భయాన్ని కాదు ధైర్యాన్ని ఎన్నుకొని, జ్ఞానాన్ని ఆయుధంగా, ఆత్మవిశ్వాసాన్ని బలంగా చేసుకొని విద్యా ద్వారాలను మూసివేయబడిన వారికి తెరిచారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బోధనా, బోధనేతర సిబ్బంది,పరిశోధకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దరఖాస్తులు పరిష్కరిస్తేనే ప్రజలకు మేలు జరుగుతుంది

## కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 03 మేజర్ న్యూస్: జిల్లాలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులు పూర్తిగా పరిష్కారం అయినప్పుడే ప్రయోజనం చేకూరుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలో భూ భారతి, 22-ఏ, సాదా బైనామా, అసైన్డ్ భూముల దరఖాస్తులపై అన్ని మండలాల తహసీల్దార్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తుల స్థితిగతులను సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సంబంధిత దరఖాస్తులను నిబంధనల ప్రకారం వేగవంతంగా పరిష్కరించాలని తహశీల్దార్లను ఆదేశించారు. దరఖాస్తుదారులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా సమయపాలనతో స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. పెండింగ్కు కారణాలను గుర్తించి వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు.అలాగే, క్షేత్రస్థాయిలో పరిశీలన అవసరమైన చోట ఆలస్యం లేకుండా నివేదికలు సమర్పించాలని, అర్హులైన వారికి న్యాయం జరిగేలా పారదర్శకంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన సూచించారు. పోర్టల్ లో అప్. లోడ్ చేస్తున్నారు కానీ ఫిజికల్ గా ఫైల్స్ పంపడం లేదని అందువల్ల ఆర్డిఓ, అదనపు కలెక్టర్, కలెక్టర్ స్థాయిలో ఫైల్స్ పెండింగ్ ఉంటున్నాయని తెలిపారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

హనుమకొండ, జనవరి 3, మేజర్ న్యూస్ సూర్య: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను, బీఎల్ఓలను ఆదేశించారు.







శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని ఎన్ఐసీ హాలులో వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించి 2002 ఓటర్ల జాబితాను ప్రస్తుత ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ ప్రక్రియను అధికారుల సమక్షంలో బూత్ లెవెల్ అధికారులు చేస్తుండగా జిల్లా కలెక్టర్ ఈ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ గురించి అధికారులు, బిఎల్ఓ లను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అవసరమైతే ఇంటింటికీ వెళ్లి ఓటర్ల జాబితాలో వివరాలను సేకరించి మ్యాపింగ్ చేయాలని సూచించారు. 15 రోజుల్లో ఈ



ప్రక్రియను పూర్తిచేయాలని అధికారులు, బి ఎల్ ఓ లను కలెక్టర్ ఆదేశించారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియకు సంబంధించి ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల గురించి వారికి కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు, బిఎల్వోలు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు



స్టేషన్ ఘనపూర్,జనవరి 03,మేజర్ న్యూస్(సూర్య):సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో డిఎస్ వెంకన్న కార్యాలయ సిబ్బందితో కలిసి సావిత్రి బాయి పూలె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఆనాడుఆడపిల్లల చదువు కొరకు పోరాటం చేసిన మహానుభావురాలు సావిత్రి బాయి పూలే అని పేర్కొన్నారు. ఆమె ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పరిపాలన అధికారి డి.శంకరయ్య,నాయబ్ తహసీల్దారు వేణు కుమార్, సీనియర్ సహాయకులు డి.ఉపేందర్, శ్రీనివాస్, జూనియర్ సహాయకులు వినయ్, స్రుజన్ కుమార్, బంగారి, శ్రీనివాస్, సునీల్, సంతోష్, టైపిస్టు ఎల్లయ్య, రికార్డు అసిస్టెంట్ వి. వెంకటేశ్వర్లు, సువార్త, కార్యాలయ సబార్డినేటర్లు సారయ్య, అశోక్, సురెందర్, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రీట్ వెండర్లకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గొడుగులు పంపిణీ



వెంకటాపూర్, జనవరి 03, మేజర్ న్యూస్ సూర్య : ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో స్ట్రీట్ వెండర్లకు నీడనిచ్చే పెద్ద లయన్స్ గొడుగులను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రోడ్లపై కూరగాయలు, పండ్లు తదితర వస్తువులు విక్రయించే వీధి వ్యాపారులకు వర్షంలో తడవకుండా, వేసవిలో నీడ కల్పించేలా ఈ గొడుగులు ఎంతో ఉపయుక్తమని తెలిపారు. సభ్యుల సహకారంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ లయన్ చుంచు రమేష్, ఫాస్ట్ ప్రెసిడెంట్లు మెరుగు రమేష్, లయన్ నరేడ్ల భాస్కర్, లయన్ ఇప్పకాయల ఉదయ్తో పాటు ఇతర లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

కాటారం, జనవరి 03, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం ధర్మసాగర్ గ్రామంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడిపల్లి రవి తల్లి గడిపల్లి సమ్మక్క మృతి చెందారు. మంత్రి శ్రీధర్ బాబు, శ్రీనుబాబు ఆదేశాల మేరకు శనివారం సమ్మక్క కుటుంబాన్ని పరామర్శించి రూ.2000, 50 కేజీల బియ్యం అందజేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనూష రాజు ,మాజీ సింగల్ విండో డైరెక్టర్ మాజీ సర్పంచ్ తోట మల్లికార్జున్, వార్డ్ నెంబర్ తోట మల్లికార్జున్, పొట్ల శ్రీను ,అలికి సమ్మయ్య, తోట రాకేష్, కొరబోయిన నవీన్, కనుకుంట్ల నాగరాజు, సుఖాసి మహేందర్, మధు, సతీష్ తదితరులు పాల్గొన్నారు

# టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



తాడ్వాయి జనవరి03మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రం లోని మండల విద్యా వనరుల కేంద్రంలో సావిత్రి బాయి జ్యోతి పూలే మొదటి ఉపాధ్యాయ మహిళా జయంతి వేడుకలను పురస్కరించుకొని టీఎస్ యుటిఎఫ్ తాడ్వాయి మండల శాఖ ఆధ్వర్యంలో ఇందిరానగర్ పాఠశాలలో క్యాలెండర్, డైరీ లను మండల విద్యాధికారి గడ్డి శ్రీనివాస్ సమక్షంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండలం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యార్థత రాస్తున్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన కరువు భత్యానీ ప్రకటించాలని,పిఆర్సీనీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు సుతారి పాపారావు,ప్రధాన కార్యదర్శి . అలేం భాస్కర్,ఉపాధ్యక్షులు గుమ్మడి ప్రభాకర్, కోశాధికారి. పులిష సమ్మయ్య,కమిటీ సభ్యులు ఈక రామారావు ,ఉపాధ్యాయులు తోలం లక్ష్మయ్య, రేణుక, కట్ల సంపత్, శ్రావణ్ ,మంకిడి స్వామి, సారయ్య రమేష్ నీలం బాబు తదితరులు పాల్గొన్నారు .



# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



వెంకటాపురం నూగూరు జనవరి 3 సూర్య మేజర్ న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని చక్రి మీ సేవలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మీసేవ నిర్వాహకులు చిట్యాల రోజా, చక్రి సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చరిత్రలో అక్షరాలు తెలియని అణగారిన తాడిత పీడత బడుగు బలహీన వర్గాలలో మహిళల్లో అక్షర జ్ఞానాన్ని అందించిన మహోన్నత యోధురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు.స్త్రీ జాతి హక్కుల కోసం సంఘసంస్కర్తగా అంటరానితన నిర్మూలన కోసం సమ సమాజ స్థాపన కోసం సేవకురాలుగా సమాజ ప్రేమికురాలుగా పోరాటి నారీగా ఉద్యమ వనితగా కుల నిర్మూలన కోసం వ్యతిరేకంగా ఈ దేశ పీడిత ప్రజల కోసం పిల్లల్ని సైతం కనకుండా సమాజం కోసం అహర్నిశలు శ్రమించి తన ప్రాణాలను అర్పించిన మహోన్నతరాలు సావిత్రి బాయి పూలే అని అన్నారు.నేటి ఆధునిక భారతదేశంలో స్త్రీలు అన్ని రంగాల్లో దూసుకుపోవడానికి ముఖ్య కారణం పూలే దంపతులు అన్నారు.ఈ కార్యక్రమంలో సోనీ, శ్రీరామ్, మద్దుకూరి నెహ్రూ గాంధీ తదితరులు పాల్గొనడం జరిగింది.

# చిన్నపెండ్యాల ఏడవ వార్డుకు డ్రైనేజి కాలువ నిర్మించాలని ఎన్ హెచ్ అధికారులకు వినతి



స్టేషన్ ఘనపూర్,(చిల్పూర్),జనవరి03,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా చిల్పూర్ మండలం చిన్న పెండ్యాల గ్రామంలో గల జాతీయ రహదారి విషయంలో 7 వ వార్డు ప్రజలకు డ్రేన్ లేకపోవడం వలన ఇబ్బంది పడుతున్నామని ఎన్నికల ప్రచారంలో గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు సర్పంచ్ ఇల్లందుల తిరుపతమ్మ ఆదేశాలమేరకు ఇల్లందుల సుదర్శన్ అదేవిధంగా తాళ్ళపెళ్ళి రాజు శనివారం ఎన్ హెచ్ అధికారి లింగయ్యను కలిసి పరిస్థితి వివరించారు.ఈ మేరకు సానుకూలంగా స్పందించి ఆయన త్వరలో సంబంధిత ఏఈ మధుసూదన్ ను పంపించి సమస్యను పరిష్కరించేందుకు కృషి చెస్తానని హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు.

# ఘనంగా సావిత్రి బాయ్ పూలే జయంతి వేడుకలు

తాడ్వాయి జనవరి 3మేజర్ న్యూస్ సూర్య : మండల వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల్లో శనివారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా అధికారులు ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలో మండల విద్యా శాఖ ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రి బాయ్ పూలే 196వ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని మండల విద్యాశాఖ అధికారి గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు మాత సావిత్రి బాయ్ పూలే ను ఆదర్శముగా తీసుకొని విద్యాభివృద్ధికి తొడపడాలని పిలుపునిచ్చారు.ఈ సందర్బంగా మహిళా ఉపాధ్యాయులు ఇందిరానగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక , బీరెల్లి స్కూల్ కాంప్లెక్స్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్ గోపు కళ్యాణి లను ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాపారావు, భాస్కర్ ,శ్రవంత్, స్వామి,సంపత్, లక్ష్మయ్య, సి ఆర్ పి వసంత్ రావు ,మండల విద్యా వనరుల కేంద్రం ఎం ఐ



ఎస్ కోఆర్డినేటర్ నీలం బాబు,కంప్యూటర్ ఆపరేటర్ సారయ్య ,రమేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగం లో బాలికలు ముందంజ

## పఠన నైపుణ్యాల పెంపు కు జనగాం రీడ్స్

### ప్రతి విద్యార్థి పఠన నైపుణ్యాలు సాధించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, జనవరి 3 ,మేజర్ న్యూస్ సూర్య: దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే బాలికా విద్యను ప్రోత్సహిస్తూ సమాజ అభివృద్ధికి విశేష కృషి చేశారని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. శనివారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా విద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సావిత్రి బాయి జన్మదినోత్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సావిత్రి బాయి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంస్కర్త సావిత్రి బాయి పూలే జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. సావిత్రి బాయి పూలే మహిళా విద్యకు నాంది పలికిన మహోన్నత వ్యక్తి అని, కుల వివక్ష, లింగ వివక్షలను ఎదుర్కొని బాలికల విద్య కోసం అహర్నిశలు శ్రమించారని పేర్కొన్నారు. మహిళలు చదువుకుంటే సమాజం ముందుకు సాగుతుందన్న దృఢ నమ్మకంతో ఆమె చేపట్టిన ఉద్యమం నేటి తరం



మహిళలకు ఆదర్శమని తెలిపారు.సావిత్రి బాయి పూలే విద్యా రంగంలో చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆమె బాటలో నడుస్తూ మహిళా ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మహిళా ఉపాధ్యాయుల కృషి వల్లే విద్యా రంగం నిరంతరం అభివృద్ధి చెందుతోందని అన్నారు. ప్రభుత్వ పాఠశాల లలో ఎక్కువ మంది బాలకలే ఉన్నారని వారి ఉన్నత మైన భవిష్యత్ కి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు జిల్లాలోని అన్ని పాఠశాల లో జనగాం రీడ్స్ అనే కార్యక్రమాన్ని100 రోజుల ప్రోగ్రాం గా నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు దీని ద్వారా ప్రతీ పాఠశాల లో పది నిమిషాలు ప్రత్యేకముగా విద్యార్థుల పఠన నైపుణ్యం పెరిగేలా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు. పఠన నైపుణ్యాలు పెంపొందెల క్విజ్ ప్రోగ్రామ్స్ తదితర కార్యక్రమలను నిర్వహించాల న్నారు. ఫిబ్రవరి 26 న జరిగే ఫౌండేషన్ లర్నింగ్ సర్వే లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచేందుకు ఇంగ్లీష్, గణితం పైన ప్రశ్నల నిధి ని రూపొందించి ప్రతి పాఠశాల కు పంపించాలని విద్యార్థులచే సాధన చేపించాలన్నారు. కార్యక్రమంలో టీజీఎమ్ఎస్ లింగాల ఘనపూర్ విద్యార్థుల కథాశంకలన పుస్తకాన్ని, ఎఫ్ఎల్ఎస్ క్వశ్చన్ బ్యాంకులను కలెక్టర్ ఆవిష్కరించారు. విద్యార్థులని ఉద్దేశించి కథా సంకలనం ప్రశంసనీయమని తదుపరి ఆంగ్ల కథలు కూడా రాయాలని ప్రోత్సహించారు.కార్యక్రమంలో ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకి ధ్రువపత్రాలు, మెమొంటో ప్రధానం చేసారు. సన్మాన గ్రహీతలను ఉద్దేశించి మాట్లాడారు.ప్రతీ బాలిక సమాజంలో తనకుతాను జీవించేలా మహిళా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. విద్య లక్ష్యం స్వయంప్రతిపత్తి కావాలని తెలిపారు. అనంతరం సన్మాన గ్రహీతలకు శుభాకాంక్షలు, విద్యాశాఖకి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో విద్యాశాఖ ఏడి సత్యనారాయణ మూర్తి, డిసిఈబి సెక్రెటరీ చంద్రభాను, ఏ ఎం ఓ శ్రీనివాస్, జి సి డి ఓ గౌసియా బేగం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## క్రికెట్ క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ



కాటారం, జనవరి 03, మేజర్ సూర్య న్యూస్: క్రికెట్ క్రీడాకారులకు మంథని యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్ క్రీడా దుస్తులను పంపిణీ చేశారు.మహాదేవపూర్ మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎం పి ఎల్ 4 కాటారం సబ్ డివిజన్ సాయి క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొంటున్నటువంటి కాటారం మండలానికి సంబంధించిన జి సి ఏ ( గారేపల్లి క్రికెట్ అసోసియేషన్ )క్రికెట్ టీం సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎర్రవెల్లి విలాస్ రావు ,యూత్ కాంగ్రెస్ పలిమెల మండల అధ్యక్షుడు దండెర రాజేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చాంద్ పాషా, వార్డ్ మెంబర్ జాడి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## తహసిల్దార్‌ను సన్మానించిన నూతన సర్పంచ్ లు

గీసుగొండ జనవరి 03 మేజర్ న్యూస్ (సూర్య)రెవెన్యూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఎన్నికైన గీసుగొండ తహసిల్దార్ ఎండి.రియాజుద్దీన్ ను రాంపురం గ్రామ సర్పంచ్ రడం భరత్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.అనంతరం సర్పంచ్ రడం భరత్ మాట్లాడుతూ ప్రజల కోసం అంకితభావంతో సేవలందిస్తున్న రియాజుద్దీన్ నాయకత్వానికి అభినందనలు తెలిపారు. ప్రజాసేవ, పరిపాలనలో నిబద్ధతతో ముందుకు సాగుతున్న ఆయనకు ఈ గౌరవం మరింత శక్తినిచ్చి,రాష్ట్ర రెవెన్యూ శాఖ మరింత ప్రజాపరంగా అభివృద్ధి చెందేందుకు దోహదపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సూర్యతండా సర్పంచ్ బానోతు రాఘవేంద్ర,మనుగొండ గ్రామ సర్పంచ్ పేర్ల శ్రవణ్ పలువురు ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## ఓసి త్రీ బాంబ్ బ్లాస్టింగ్ తో కూలిన గోడలు

### పరశురాం పల్లిలో తప్పిన ప్రమాదం ఇల్లు ధ్వంసం

### ఇంటిని పరిశీలించిన సర్పంచ్ సాంబయ్య యాదవ్



గణపురం రూరల్ జనవరి 03 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ఓసి త్రీ గని బ్లాస్టింగ్ తో పరశురాం పల్లిలో గోడలు కూలి ఇల్లు పాక్షికంగా ధ్వంసమయింది. శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో జరిగిన బాంబు బ్లాస్టింగ్ వల్ల పరశురాం పల్లి గ్రామానికి చెందిన బేతి మల్లక్క ఇంటి గోడలు కూలిపోగా పాక్షికంగా ఇల్లు ధ్వంసమయింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. గతంలో కూడా బ్లాస్టింగ్ వల్ల పలుమార్లు ఇండ్ల గోడలకు బీటలు బారయి. ప్రమాద విషయం తెలుసుకున్న పరశురాం పల్లి సర్పంచ్ ఉడుత సాంబయ్య యాదవ్, కార్యదర్శి మదన్ లు మల్లక్క ఇంటికి వెళ్లి ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాంబయ్య యాదవ్ మాట్లాడుతూ బ్లాస్టింగ్ వల్ల గ్రామంలోని ఇండ్లు ప్రమాదం అంచున ఉన్నాయని గతంలో పలుమార్లు కూడా గోడలు కూలిపోయాయని అన్నారు. ఈ విషయమై సింగరేణి జిఎంకు , స్థానిక తాసిల్దార్ కు లిఖిత పూర్వకంగా వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు. గోడలు కూలి ఇల్లు ధ్వంసమైన మల్లక్క కుటుంబానికి సాయం అందించాలని సింగరేణి అధికారులకు సర్పంచ్ విజ్ఞప్తి చేశారు. గోడలు కూలిన ఇంటిని ఆర్ ఐ దేవేందర్ పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.



## టీఎస్ యూటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్

వరంగల్ జనవరి 03 మేజర్ న్యూస్ (సూర్య)టీఎస్ యుటిఎఫ్ 2026 క్యాలెండర్,డైరీని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆవిష్కరించారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, టి.ఎస్.యు.టి.ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్, ప్రధానకార్యదర్శి సుజన్ ప్రసాదరావు, ఉపాధ్యక్షులు మేకిరి దామోదర్, కోశాధికారి ఎస్.ఎ.రవూఫ్, కార్యదర్శులు కె.రమేష్,జి.కరుణాకర్, టీవీ సత్యనారాయణ,పోశాల కుమారస్వామి, మండల బాధ్యులు వి.నరసింహ రావు, రాజిరెడ్డి,ఎన్.కుమారస్వామి,పి.శ్రవణ్ కుమార్,ఒ.కుమార్, పి.శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల అంచనాలను పరిశీలించిన కమిషనర్

### 3 వ డివిజన్ ఆరేపల్లి లో క్షేత్ర స్థాయిలో పరిశీలన



వరంగల్ టౌన్, జనవరి 3, మేజర్ న్యూస్ సూర్య: బల్దియా పరిధి లోని 3 వ డివిజన్ ఆరేపల్లి లో స్థానికుల అభ్యర్థన మేరకు సి సి రోడ్డు, డ్రైన్ నిర్మాణాలకు ఇంజినీరింగ్ అధికారులు రూపొందించిన ప్రతిపాదనలను కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ శనివారం క్షేత్ర స్థాయిలో సందర్శించి అట్టి ప్రతిపాదనల తో పాటు నిర్మిత ప్రాంతాలను ప్రత్యక్షం గా పరిశీలించారు. కార్యక్రమం లో ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డి ఈ సతీష్ ,టి పి ఎస్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

హనుమకొండ, జనవరి 3, మేజర్ న్యూస్ సూర్య: భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ రవి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సావిత్రిబాయి పూలే జయంతి





ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించి విద్యా బోధనలో ఉత్తమ పనితీరు కనబరిచిన మహిళా ఉపాధ్యాయినులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా శాలువాలతో సత్కరించి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో డీఆర్వో వైవి గణేష్, డీఈవో గిరిరాజ్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నడికూడ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా పెద్ద బోయిన రవీందర్ యాదవ్

నడికుడ డిసెంబర్ 3 మేజర్ న్యూస్ సూర్య : నడికూడ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు నడికూడలో నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో సమావేశమయ్యారు.ఈ సమావేశంలో నార్లపూర్ గ్రామ సర్పంచ్ పెద్ద బోయిన రవీందర్ యాదవ్ ను నడికూడ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఫోరం ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణాపురం సర్పంచ్ పెండ్లి లక్ష్మి,కార్యదర్శిగా కంటాత్మకూర్ సర్పంచ్ కొంగంటి తిరుపతి,ఉపాధ్యక్షుడిగా రాయపర్తి సర్పంచ్ రాజు జగత్ ప్రకాష్,కోశాధికారి గా ధర్మారం సర్పంచ్ భాషిక ఎల్లస్వామి లను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో నడికూడ మండలంలోని సర్పంచులు కుడ్ల మల్లాల్ రావు,చర్లపల్లి రేణుక, చౌటుపర్తి రూప,ధర్మారం ఎల్లస్వామి,కౌకొండ ఓదెల శ్రీలత, ముస్తాల పెళ్లి వెంకటేష్, నర్సక్కపల్లి ముత్యాలు,పులిగిల్ల ఇనుగాల పద్మా,సర్వాపూర్ శ్రీలత,వరికోల్ కుమారస్వామి,కంటాత్మకూర్ కోంగంటి తిరుపతి, రాయపర్తి రాజు జగత్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.అలాగే నడికూడ మండల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అప్పం కుమార్ స్వామితో పాటు వివిధ గ్రామాల, మండల స్థాయి నాయకులు హాజరయ్యారు.నూతనంగా ఎన్నికైన పదాధికారులను అభినందిస్తూ, మండల అభివృద్ధికి సమిష్టిగా పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ నేతకు పదవి పరకాల నియోజకవర్గం లోని నడికుడ మండలం నార్లాపూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన పెద్ద బోయిన రవీందర్ యాదవ్ టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటి నుండి ఎన్ని ఒత్తిడిలు ఎదురైనా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ క్రియాశీలకంగా పనిచేశారు. గెలిచిన సర్పంచ్లలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కావడం తోపాటు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి ప్రధాన అనుచరుడిగా గుర్తింపు పొందారు. ఈ క్రమంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు రవీందర్ యాదవ్ను ఏకగ్రీవంగా మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.



# ప్రమాదాల నివారణకు రహదారులపై గుంతలు పూడ్చాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 03 మేజర్ న్యూస్: జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు రహదారులపై ఏర్పడిన గుంతలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో పోలీస్, రవాణా, ఆర్అండ్బి, జాతీయ రహదారులు, వైద్య, పంచాయతీ రాజ్ తదితర శాఖల అధికారులతో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్స్ను గుర్తించి పోలీస్, రవాణ, ఆర్అండ్బి అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. రహదారులపై పశువుల సంచారాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్,పంచాయతి రాజ్ అధికారులను ఆదేశించారు. ప్రతి నెలా క్రమం తప్పక రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించాలని స్పష్టం చేశారు. అలాగే నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా పెట్రోలింగ్, అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తేవాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలలు అన్ని సంక్షేమ శాఖల వసతి గృహాల విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించాలని, విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులు రోడ్డు భద్రత నియమాలు పాటించేలా ప్రచారం చేయాలని తెలిపారు. వాహనదారుల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచడం, మద్యం సేవించి వాహనం నడపడంపై కఠిన చర్యలు, హెల్మెట్-సీట్ బెల్ట్ తప్పనిసరి అమలు, ప్రమాదం జరిగిన వెంటనే అత్యవసర వైద్య సేవలు అందేలా వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు.రోడ్డు భద్రత లక్ష్యంగా ప్రతి శాఖ తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తేనే ప్రమాదాలను






గణనీయంగా తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు.ప్రమాదం జరిగినప్పుడు క్షతగాత్రులను అత్యవసర వైద్య సేవలకు తరలించిన వ్యక్తులకు రహవీర్ అవార్డుతో పాటు రూ.25 వేలు నగదు బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, ఆర్టీఓ సంధాని, ఆర్అండ్బి ఈఈ రమేష్, ఎన్ హెచ్ ఈఈ మనోహర్, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి డా. మధుసూదన్, ఐరాడ్- డిఆర్ఎం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పాటించాలి

## కాటారం డిఎస్పి సూర్యనారాయణ

మహాదేవపూర్ జనవరి 3, మేజర్ న్యూస్ సూర్య: రోడ్డు భద్రత ప్రమాణాలు తప్పనిసరి పాటించాలని అలాగే సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కాటారం డీఎస్పీ సూర్యనారాయణ అన్నారు. శనివారం మహాదేవపూర్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎం పి ఎల్ క్రికెట్ క్రీడాలను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోడ్డుపై వాహనాలను నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్, ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలను నడపాలని ఆయన తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడపవద్దని, వాహనం నడిపే వారికి తప్పనిసరిగా లైసెన్స్ తో పాటు వాహనాలకు సంబంధించి అన్ని పత్రాలు సరిగ్గా ఉండేలా చూసుకోవాల నిఅన్నారు. ఎక్కడైనా ప్రమాదాలు జరిగితే వెంటనే 108 అంబులెన్స్ కు, పోలీసులకు సమాచారం అందించి బాధితులను ఆసుపత్రికి తరలించి వారి ప్రాణాలను కాపాడుతే ప్రభుత్వ పరంగా వారికి వచ్చే సేవలను అందిస్తామని సూచించారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఎవరు భయపడకూడదని సాక్షులుగా చేర్చుతారని ఆలోచించవద్దని ఎదుటివారి ప్రాణాలను కాపాడితే వారికి ప్రభుత్వం నుండి వచ్చే సహాయ సహకారాలు అందుతాయని తెలిపారు. ముఖ్యంగా సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఫోన్ లింకు ఫైల్స్ ను ఓపెన్ చేయకూడదని, ఓటీపీలు ఎవరికి చెప్పవద్దని ఒకవేళ తెలిసో తెలియక సైబర్ క్రైమ్ గురైతే 1930కు వెంటనే కాల్ చేస్తే తమ సహాయ సహకారాలు అందుతాయని వివరించారు. నిత్యం సెల్ ఫోన్ వాడకం వల్ల ఆరోగ్యం చెడిపోతుందని అవసరాల మేరకే ఫోన్ వాడాలని సూచించారు.యువత రోడ్డు




భద్రత, సైబర్ నేరాల పట్ల ఇతరులకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. అనంతరం ఫ్రాడ్ క ఫుల్ స్టాప్ పోస్టర్లను ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు, సర్పంచ్ హసీనా భాను, సీఐ వెంకటేశ్వర్లు, మహదేవపూర్, కాళేశ్వరం, పలిమెల ఎస్సలు పవన్ కుమార్, సాయి శశాంక్, తమాషా రెడ్డి, రమేష్, టీజీఎస్పీ ఆర్ ఐ శ్రీధర్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్. కుదురుపల్లి సర్పంచ్ చల్ల సమ్మిరెడ్డి తోపాటు పలువురు పాల్గొన్నారు.

## పిఆర్‌టీయు ఆధ్వర్యంలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం





మహదేవపూర్ జనవరి 3, మేజర్ న్యూస్ సూర్య: పిఆర్‌టీయు ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని మహాదేవపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తెలంగాణా పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ మాట్లాడుతు మహిళలు బాలికలు విద్యకు దూరం కాకూడదని సావిత్రిబాయి పూలే చేసిన సేవ ఎవరు మరువలేనిదని ఆయన అన్నారు. భారతదేశంలో స్త్రీలందరికీ విద్యాబోధన ఉండాలని వారు విజ్ఞానవంతులు కావాలని ఆకాంక్షించిన వారిలో మాత సావిత్రిబాయి పూలే మొదటి వ్యక్తిగా నిలిచిపోయిన మహానుభావురాలని అన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న సునీతకు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామచంద్రమూర్తి,మడక మధు, మల్లేశం, శరత్, తో పాటు పలువురు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి మహిళా లోకానికి సావిత్రిబాయి పూలే ఆదర్శం

### సర్పంచ్ ప్రవళిక గుణ్ణ



తాడ్వాయి జనవరి 03 మేజర్ న్యూస్ సూర్య : చదువుల తల్లి సావిత్రి బాయి పూలే జన్మదినం సందర్భంగా సర్పంచ్ ప్రవళికా-గున్నూ ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి మాట్లాడుతూ నేటి మహిళా లోకానికి సావిత్రిబాయి పూలే ఆదర్శమన్నారు. ఆడవాళ్లకు చదువు అందుబాటులో లేని కాలంలో అక్షరాలను గడప గడపకు చేర్చి నిరక్షరాస్యతే అన్ని రుగ్మతలకు కారణమని ఆడవాళ్ల చదువుతోనే సమాజ మార్పు సాధ్యమనీ అందరూ చదువుకోవాలనీ ముఖ్యంగా ఆడవాళ్ల కోసం ఎన్నో పాఠశాలలు నెలకొల్పిన అక్షర జ్యోతి సావిత్రిబాయి పూలే అన్నారు.ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కొమ్మాల సంధ్య మాట్లాడుతూ కుల మత,వర్గ వర్ణ విభేదాలు లేని సమ సమాజ నిర్మాణం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన దంపతులిద్దరూ జ్యోతిబా పూలే సావిత్రిబాయి పూలే ఆదర్శ ప్రాయులు అన్నారు.బాల్య వివాహాలను రూపుమాపడానికి,వితంతు పునర్వివాహాలు జరిపించడానికి, అందరినీ అక్షరాస్యులను చేయడానికి ఎన్నో అవమానాలు, అగచాట్లు ఎదుర్కొన్నారు.వీరిని ఆదర్శంగా తీసుకుని నేటి యువత ముందుకెళ్లాలనీ విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, వార్డు మెంబర్లు, కళాశాల అధ్యాపక బృందం,ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.



## సావిత్రి భాయి పూలే సేవలు చిరస్మరణీయం

### ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్

గణపురం రూరల్ జనవరి 03 మేజర్ న్యూస్ సూర్య:సావిత్రి భాయి పూలే సేవలు చిరస్మరణీయమని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్ అన్నారు. శనివారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం౽ సందర్భంగా సావిత్రి భాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయిని స్వర్ణలత ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జలంధర్,శ్రీధర్,చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్ బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం



కాటారం, జనవరి 03, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం ఒడిపిలవంచ గ్రామంలోనీ శ్రీ భూనీళ సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి మాజీ సర్పంచ్ కోడి రవికుమార్ ఆధ్వర్యంలో పాలాభిషేకం పూలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శ్రీ భూనీళ సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిత్యం జరిగే ధూప దీప నైవేద్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఆలయానికి రూప దీప నైవేద్యానికి పథకాన్ని మంజూరు చేసినందుకు దుద్దిల్ల శ్రీధర్ బాబు , దేవదాయ శాఖ కొండా సురేఖ ,దేవదాయ శాఖ ప్రిన్సిపల్ శైలజ రామయ్య కి గ్రామ ప్రజల తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోడి రవికుమార్, మాజీ ఎంపీటీసీ కర్రు నారాయణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు భగవాన్ రెడ్డి పూజారి సంతోష్ కుమార్ ,కొత్త మూర్తి మూల, మహిపాల్ రెడ్డి, శ్యామ్ సుందర్, పోచయ్య, సుబ్బారావు ,గోపన్న, రామస్వామి , వెంకటరాజ్ ,రాజేందర్, రాజబాబు, శ్రీనివాస్, సాంబరావు, సుదర్శన్, రాకేష్ ,రంజిత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి

మహాదేవపూర్, జనవరి 3.మేజర్ న్యూస్ సూర్య: మొదటి మహిళా ఉపాధ్యాయురాలు,సంఘ సంస్కర్త సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలను మహాదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఘనంగా నిర్వహించారు.జ్యోతీరావు పూలె ప్రోత్సాహంతోనే ఇంటినుండి అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలైంది.అహ్మద్ నగర్ లో ఉపాధ్యాయ శిక్షణ పొంది, ఎన్నో ఆటంకాలు అవరోధాలు ఎదుర్కొని బాలికల విద్యకై 1848 లో భర్త జ్యోతిరావుతో కలిసి నిమ్న కులాల బాలికల కోసం పూణేలో మొదటి పాఠశాలను ప్రారంభించి ఉపాధ్యాయురాలుగా జీవితం ప్రారంభించిన సంఘ సంస్కర్త సావిత్రిభాయి పూలే అని, ప్రతీ ఆడపిల్ల సావిత్రి భాయి పూలే ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రధానోపాధ్యాయులు అన్నారు.ఈ కార్యక్ర మంలో రాజిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి,రాజయ్య, అనిల్ కుమార్,సమ్మయ్య, శ్రీమతి షాజహా, శ్రీమతి అనిత, శ్రీమతి కవిత, కిరణ్ కుమార్, కోటేశ్వర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ డా. కడియం కావ్య

స్టేషన్ ఘనపూర్, జనవరి03,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని మోడల్ కాలనీలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గట్టు రాకేష్ చిత్రపటానికివరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య శనివారం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ఎంపీ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, కుటుంబ







సభ్యులకు ధైర్యం చెప్పారు. వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబటి కిషన్ రాజు,జీడీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసిన సర్పంచ్

స్టేషన్ ఘనపూర్, జనవరి03,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన మారబోయిన గట్టయ్య కుటుంబ సభ్యులను సర్పంచ్ ముక్కెర స్వరూప రవికుమార్ యాదవ్ శనివారం పరామర్శించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోవిందు ఇసాక్, గ్రామ శాఖ అధ్యక్షుడు గోవిందు రాజయ్య, మాజీ సర్పంచ్ బూరు నరేందర్, మాజీ ఎంపీటీసీ బెల్లం వెంకటస్వామి, పులిగిల్ల పార్వతి గట్టయ్య, మెర్గు రాజయ్య వార్డ్ మెంబర్ మీర్జా అజ్జు, ఉపాధ్యక్షుడు పులిగిల్ల కుమార్, మాజీ ఉపసర్పంచ్ గోవిందు మల్లేశం, గోవింద్ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలి

### ఎర్రబెల్లి దయాకర్ రావు,చల్లా ధర్మారెడ్డి

పరకాల, డిసెంబర్ 3, మేజర్ న్యూస్ సూర్య: పరకాల మున్సిపాలిటీ ఎన్నికల్లో పరకాలగడ్డపై గులాబీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని పరకాల మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. శనివారంహనుమకొండ లోని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నివాసంలో పరకాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పట్టణ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజల సమస్యల పరిష్కారంలో పార్టీ చేసిన సేవలను ప్రజలకు గుర్తుచేయాలని సూచించారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజలకు తెలియచేయాలని సూచించారు. ఐక్యత, క్రమశిక్షణతో ముందుకు సాగితే పరకాలలో ఘన విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయకు,మాజీ ప్రజాప్రతి నిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు విద్యాబాటలు వేసింది సావిత్రి భాయి పూలే

## సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్

మహాదేవపూర్. జనవరి 3.మేజర్ న్యూస్ సూర్య: దేశంలో మహిళల విద్యకు బాటలు వేసిన మహానీయురాలు సావిత్రి బాయి పూలె అని మహాదేవపూర్ సర్పంచ్ హసీనాభాను అక్బర్ ఖాన్ అన్నారు.సమాజంలో అణగారిన వర్గాల పిల్లలు, మహిళలు విద్యను అందించాలిసిందే అనే ధృఢ సంకల్పంతో ఆమె ముందుకు సాగారు.సావిత్రి బాయి భర్త మహాత్మా జ్యోతిరావు పూలేతో కలిసి దేశంలో తొలి బాలికల పాఠశాలను ప్రారంభించి, మహిళా విద్యలో విప్లవాత్మక మార్పుకు నాంది పలికారన్నారు.నాడు మహిళలు చదవడం పాపంగా భావించిన పరిస్థితుల్లో, తీవ్ర అవమానాలు, అడ్డంకులను ఎదుర్కొంటూ సావిత్రి బాయ్ పూలె ఉపాధ్యాయురాలిగా సేవలందించారపే ర్కొన్నారు. బాల్యవివాహాలు, కుల వివక్ష, స్త్రీలపై అణచివేతలకు వ్యతిరేకంగా ఆమె చేసిన పోరాటం నేటికీ ఆదర్శంగా నిలుస్తోంది అని వారు గుర్తు చేశారు. ఆమె కేవలం ఉపాధ్యాయురాలే కాక, కవయిత్రి, సామాజిక సంస్కర్తగా కూడా విశేష సేవలందించారు. సావిత్రి బాయ్ పూలె జీవితం విద్యే ఆయుధం, సమానత్వమే లక్ష్యం అనే సందేశాన్ని నేటి తరానికి అందిస్తోంది. ఆమె



సేవలను స్మరించుకోవడం అంటే మహిళా హక్కులు, సామాజిక న్యాయంపై మరింత కట్టుబాటుతో ముందుకు సాగడమేనని మహాదేవపూర్ సర్పంచ్ ఎండి హసీనా బానో అక్బర్ ఖాన్ అన్నారు. ఈ కార్యక్రమలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాపు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్కూ అశోక్. జవాజి తిరుపతి,కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి బుర్రి శివరాజ్,మహదేవపూర్ ఉపసర్పంచ్ శ్రీజ సరేష్ , బేగ్లూరు ఉపసర్పంచ్ చల్లూరి సదానందచారి , మెరుగు పెద్ద సమ్మయ్య,వి. రాజబాపు ,పెద్దింటి రాం బాబు ,శంశీర్ , జగన్ రెడ్డి, వీరాగంటి రాము , మాజీ ఉపసర్పంచ్ మోతే సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# వితంతువులకు గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో

# 200మందికి చీరలు, దుప్పట్లు పంపిణీ




వెంకటాపురం నూగూరు జనవరి 3 సూర్యా మేజర్ న్యూస్: ములుగు జిల్లా ,వెంకటాపురం మండల కేంద్రంలోని, గ్రేస్ సర్వీస్ సొసైటీ వారు వెంకటాపురం మండల కోఆర్డినేటర్ జి ప్రేమ్ రాజు ఆధ్వర్యంలో రాక్ చర్చ నందు నిరుపేదలైన వితంతులకు రెండు వందల మందికి చీరలు, దుప్పట్లు పంపిణీ





చేశారు. ఈ కార్యక్రమం వెంకటాపురం బీసీ మర్రిగూడెం సర్పంచ్ ఎస్ రాజేశ్వరి చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ జి ఎస్ ఎస్ వారు చేయుచున్న సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో పాస్టర్స్ కాల ప్రసాద్ , సత్యానందం, నతానియల్ ,నెహెమ్యా, కృపానిది, పాల్గొన్నారు

# ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు

**సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి సీతక్క చిత్రపటాలకు పాలాభిషేకం**

**నిధుల మంజూరుకు కృషి చేసిన మంత్రి సీతక్కకు ధన్యవాదాలు**

**ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సయ్యద్ అఫ్జల్ పాషా**

ఏటూరునాగారం, జనవరి 3, మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి సీతక్క చిత్రపటాలకు ఏటూరునాగారం ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు పాలాభిషేకం చేశారు. ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం అసంపూర్తిగా ఉన్న విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క వెంటనే రూ.35 లక్షల నిధులు భవన నిర్మాణానికి మంజూరు చేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సయ్యద్ అఫ్జల్ పాషా ఆధ్వర్యంలో భవన నిర్మాణ స్థలంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క చిత్ర పటాలకు క్షీరాభిషేక కార్యక్రమం నిర్వహించగా, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యక్రమంలో జర్నలిస్టులు నూక ప్రభాకర్, వసంత రమేష్,అలువాల శ్రీను, బోడ సత్యం, లకుమయ్య, జూపాక కృష్ణ, గంపల శివ, పెండ్యాల ప్రభాకర్, తిరుమల్,



గంగాధర్, రాజు, రాకేష్, కిరణ్, గుండెల శ్రీను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇర్సవడ్ల వెంకన్న, దేవేందర్, చిటమట రఘు, చిన్న ఎల్లయ్య మండల నాయకులు పాల్గొన్నారు.



## సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయినిలకు ఘన సన్మానం

గణపురం రూరల్ జనవరి 03 మేజర్ న్యూస్ సూర్య: సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో డిఇఓ రాజేందర్ ఆధ్వర్యంలో మహిళ ఉపాధ్యాయినిలను ఘనంగా సన్మానించారు. గణపురం మండలం నుండి టి రజిత పీఎం శ్రీ మోడల్ స్కూల్ గణపురం, కే సరిత ఫిజికల్ డైరెక్టర్ గణపురం ఉన్నత పాఠశాలల,కు చెందిన ఉపాధ్యాయినిలను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.



## ప్రమాద బాధితునికి ఆర్థిక సహాయం అందుచేత

టేకుమట్ల జనవరి 03 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డి పేట గ్రామానికి చెందిన ఆలకుంట రాజు తన ద్విచక్ర వాహనంపై వ్యక్తిగత పనుల నిమిత్తం రాఘవరెడ్డి పేట నుండి టేకుమట్లకు వెళుతుండగా టేకుమట్ల హనుమాన్ దేవాలయం వద్ద ఎదురుగా వస్తున్న ఇసుక ట్రాక్టర్ శుక్రవారం రాత్రి ఢీకొట్టడంతో రోడ్డు ప్రమాదానికి గురి అయిన విషయం తెలుసుకున్న రాఘవ రెడ్డి పేట సర్పంచ్ వంగ మమత శ్రీధర్ ఎన్ ఎస్ ఆర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రాజు వద్దకు వెళ్లి ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకుని మనోధైర్యం కల్పించి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ వంగ ప్రభాకర్ గౌడ్, పసరగొండ లక్ష్మణ్, కల్లూరు సుదర్శన్, కొండ్ర రమేష్ చుక్క సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో ముందుకు సాగాలి

## ఘనంగా పూలే జయంతి వేడుకలు



నెక్కొండ డిసెంబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య): సామాజిక అణచివేత ,మహిళా వివక్షత పై పోరాడి భారతీయ సమాజంలో బాలికల విద్యా వ్యాప్తికి, మహిళల అభివృద్ధికై సావిత్రిబాయి పూలే జీవన పర్యంతం కృషి చేశారని నెక్కొండ మండలం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు బూర్గుపల్లి శ్రవణ్ కుమార్ అన్నారు. సావిత్రిబాయి ని పూర్తిగా తీసుకొని బాలికలు



మహిళలు ముందుకు సాగి అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని కోరారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఆమె చేసిన సేవలను కొనియాడారు. మహిళా మాతృమూర్తుల కృషి పట్టుదల వల్లనే అనేక కుటుంబాల్లో నిరంతర వెలుగులు ప్రసరిస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయినిలు మిట్టపల్లి గీత , కంపా భూలక్ష్మిలను శాలువాలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గీత,యాకయ్య ,భూలక్ష్మి, వెంకట్రాజం, దయాకర్, రమేష్ ,సునీత తదితరులు పాల్గొన్నారు.





## ప్రజా ప్రభుత్వంలోనే అంగన్వాడీ కేంద్రాల బలోపేతం

**సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి**

**గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్**

**ఘనంగా అక్షరాభ్యాసం విహెచ్ ఎన్ డి కార్యక్రమం**



గణపురం రూరల్ జనవరి 03 మేజర్ న్యూస్ సూర్య: ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేస్తుందని ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. శనివారం అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మి ఆధ్వర్యంలో బీసీ కాలనీ అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం మూడవ నెంబర్ అంగన్వాడీలో వీ హెచ్ ఎన్ డి కార్యక్రమాన్ని సర్పంచ్ రాధిక శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఇందిర, శ్రావణి, దేవకమ్మ, వెంకటరమణ లతో పాటు ఏఎన్ఎం లుఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులపై గురుతర బాధ్యత..

**డిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణలో సర్పంచ్ హరిప్రసాద్**



నెక్కొండ, జనవరి 4 మేజర్ న్యూస్ ( సూర్య): ఉత్తమ సమాజా నిర్మాణంలో ఉపాధ్యాయులపై గురజాల బాధ్యత ఉన్నదని నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ అన్నారు నెక్కొండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం డిటిఎఫ్ వార్షిక క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సమిష్టిగా కృషి చేయవలసిన అవసరం ఉన్నదన్నారు. పేదలకు నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే అందుతుందని అన్నారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని కోరారు. డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బానోతు జాన్ నాయక్ మాట్లాడుతూ డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సామాజిక స్పృహ, పూర్తి నిబద్ధత కలిగి విద్యారంగంలో నాణ్యత ప్రమాణాల పెంపులో తమ వంతు పాత్రను పోషిస్తున్నదని అన్నారు. కార్యక్రమంలో నెక్కొండ స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీదేవి , ఎస్ఎంసి చైర్మన్ బి వినోద , డిటీఎఫ్ మండల అధ్యక్షులు బాలాజీ, ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, యాదగిరి, సత్యనారాయణ ,కిరణ్ , నెక్కొండ గ్రామపంచాయతీ కార్యదర్శి సదానందం ,సింగం ప్రశాంత్ , వార్డ్ నెంబర్ శ్రీకాంత్ , నెక్కొండ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 420 హామీలు ఉత్తుత్తివే



**బిఆర్ఎస్ లో భారీ చేరికలు**

**పార్టీ కండువా కప్పిన బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు**

**కాకులమర్రి (లక్ష్మణ్ బాబు) లక్ష్మీనరసింహారావు**



ఏటూరునాగారం,జనవరి 3,మేజర్ న్యూస్ సూర్య: అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను నిలువునా ముంచుతోందని,ఆ పార్టీ ఇచ్చిన 420 హామీలు కేవలం ఓట్ల కోసమే తప్ప, ప్రజల సంక్షేమం కోసం కాదని బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ధ్వజమెత్తారు. శనివారం మండలంలోని రాం నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యురాలు వంకమల్ల లత- భూమయ్య కాంగ్రెస్ పార్టీ వైఖరి నచ్చక 40 మంది కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరగా, బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి (లక్ష్మణ్ బాబు) లక్ష్మీనరసింహారావు గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ అమలు సాధ్యం కాని 420 హామీలను అమలుపరచడంలో విఫలం కావడంతో పలువురు స్వచ్ఛందంగా బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి ప్రతి గడపకూ చేరిందన్నారు.కళ్యాణ లక్ష్మి, ఆసరా పింఛన్లు, రైతుబంధు వంటి పథకాలతో ప్రజల జీవితాల్లో టిఆర్ఎస్ పార్టీ వెలుగులు నింపిందన్నారు.నేడు కాంగ్రెస్ హయాంలో రైతుబంధు లేదు, రుణమాఫీ లేదు, ఎరువులు, విత్తనాల కోసం రైతులు అల్లాడుతున్నారని, ప్రజా సమస్యలను పక్కనపెట్టిహామీలను తుంగలో తొక్కి కాలం వెళ్లదీస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో విసుగు చెందిన ఆ పార్టీ వార్డు సభ్యురాలు వంకమల్ల లత - భూమయ్య, కార్యకర్తలు తోట తిరుమలరావు, పెనుమచ్చ రమేష్,గంగరాజు,గగ్గురి నరసింహులు, బొల్లె కొమరయ్య,గార రాములు,గార శ్రీను,గజ్జురి మల్లయ్య,తోట రమేష్,బొల్లె శారద,బొల్లె సరిత, అల్లి స్వామి,అల్లి రామక్క,బొల్లె నర్సయ్య, గార చిట్టి,గగ్గురి గణేష్,తోట స్వప్న,గగ్గురి రాజేష్, గగ్గురి రాజేశ్వరరావు,దోమల వెంకటేష్,పుట్ట శ్రీను, నూక రాజేష్,శశిరేఖ,బాసిక శోభన్,నలమాసుల భారతి, చిత్తుబొత్తుల సమ్మక్క,తోట రాం కుమార్ తదితరులు టిఆర్ఎస్ పార్టీలో చేరారన్నారు.కార్యక్రమంలో రాం నగర్ సర్పంచ్ పోరిక సరిత-శ్రీను, ఉప సర్పంచ్ గార గాంధీ, మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కాకులమర్రి ప్రతీప్ రావు, గార ఆనంద్,తాడూరి రఘు,ఎండి. ఖాజా పాషా, సయ్యద్ సర్దార్ పాష గారు, కర్ర రవీందర్,అల్లి శ్రీను, ఎగ్గడి కోటయ్య, మల్లయ్య, సప్పిడి రాంనర్సయ్య, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, కొండాయి చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## బోజేర్వు పాఠశాలలో విద్యార్థుల దాహార్తిని తీర్చిన మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు దొడ్డ వెంకటలక్ష్మి

**ఇరవై వేలఖర్చుతో మిని వాటర్ ప్లాంట్ బహుకరణ**



చెన్నారావుపేట, జనవరి 3 మేజర్ న్యూస్: చెన్నారావుపేట మండలంలోని బోజేర్వు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన మంచినీరు అందించాలనే ఉద్దేశంతో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు దొడ్డ వెంకటలక్ష్మి తన ఉదారతను చాటుకున్నారు. శనివారం పాఠశాల ఆవరణలో ఆమె స్వంత ఖర్చుతో ఏర్పాటు చేసిన మిని వాటర్ ప్లాంట్ను గ్రామ సర్పంచ్ కుసుమ సతీష్ రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దొడ్డ వెంకటలక్ష్మి మాట్లాడుతూ.. విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువుపై పూర్తి శ్రద్ధ పెట్టగలరని, కలుషిత నీటి వల్ల వచ్చే అనారోగ్యాల నుండి పిల్లల



ను రక్షించాలనే లక్ష్యంతో ఈ వాటర్ ప్లాంట్ను బహుకరించినట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్పంచ్ కుసుమ సతీష్ మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థులపై ఉన్న మమకారంతో మంచినీటి ప్లాంట్ అందజేసిన అధ్యక్షురాలు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పెద్దబోయిన ఎల్లయ్య, మాజీ సర్పంచ్ పిండి విజయ బిక్షపతి,వార్డు సభ్యులు ఇట్టబోయిన రాజు, పేరెంట్స్ కమిటీ సలహాదారుడు నూకల కృష్ణ, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలల ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

- ఈ నెల 22 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి
- విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- టీజీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్ నర్సింహులపేట ప్రిన్సిపాల్ ఆమెడ అరుణశ్రీ



మరిపెడ,జనవరి 03,మేజర్ న్యూస్(సూర్య): తెలంగాణ గురుకుల పాఠశాలల్లో 202627 విద్యా సంవత్సరానికి సంబంధించి 5వ తరగతి,6వ నుండి 9వ తరగతి ప్రవేశాల కొరకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహించబడనుందని నర్సింహులపేటలోని టీజీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్ ప్రిన్సిపాల్ ఆమెడ అరుణశ్రీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనవరి 11-12-2025 నుండి 22-01-2026 వరకు ఆన్ లైన్ ప్రక్రియ కొనసాగుతుందని, ఆసక్తి గల విద్యార్థులు రూ.100 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఫిబ్రవరి 22 అధివారం రోజు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు.అన్ని జిల్లా కేంద్రాలు,ఎంపిక చేయబడిన జిల్లా కేంద్రాలలో పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు.దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు కుల ధృవీకరణ,ఆదాయ ధృవీకరణ,ఆధార్ కార్డు,జనన ధృవీకరణ,పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో,మొబైల్ నంబర్ తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.ఎస్సీ గురుకుల పాఠశాలలలోమల్కాజిగిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్ (బాలురు,బాలికలు), జగద్గిరిగుట్ట సైనిక్ స్కూల్ (బాలికలు),రుక్మాపూర్ సైనిక్ స్కూల్ (బాలురు) ప్రత్యేక పాఠశాలలలో 6వ తరగతి ప్రవేశాల కొరకు కూడా దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఆమె సూచించారు.అర్హత గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్ణీత తేదీలలోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ అరుణశ్రీ కోరారు.

## పీఆర్టీయు టీఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



కేసముద్రం,జనవరి 3, మేజర్ న్యూస్ (సూర్య): పీఆర్టీయు టీఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ ను కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోని మహాత్మా గాంధీ సెంటర్ లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంఘం కేసముద్రం మండల అధ్యక్షులు గోపాల శ్రీధర్ మాట్లాడుతూ..వెంటనే ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పీఆర్సీ ప్రకటించాలని కోరారు.ఇప్పటికే చాలా కాలయాపన జరిగిందని, పీఆర్సీ సమయం దాటి రెండు సంవత్సరాలు గడిచిన కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించడం లేదని, ఇప్పటివరకు రావాల్సిన 5 డిఏ లను వెంటనే ప్రకటించాలని గోపాల శ్రీధర్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా సంఘం కేసముద్రం మండల ప్రధాన కార్యదర్శి బీరం జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం సత్వరమే నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని,పెండింగ్ బిల్లులు, పీఆర్సీ ,ఇన్ సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహా యింపు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా బాధ్యులు ఉపాధ్యాయులు శ్రీనివాస్, భాస్కర్, హరినాథ్, గోపాల్, రాహుల్ కుమార్, హరి సింగ్, సత్యనారా యణ,రఫీ భాష, శోభ, పద్మశ్రీ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జనవరి 3.బయ్యారం మండలంలోని జగ్గుతండ పంచాయతీ పరిధిలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు.జగ్గుతండ గ్రామంలో సంత రోడ్డులో గల సావిత్రిబాయి పూలే విగ్రహానికి సర్పంచ్ జయంతి వెంకటకృష్ణ,ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.నిమ్న వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసి మహిళా విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన సామాజిక కార్యకర్త సావిత్రిబాయి పూలే అని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీసీ జన సభ నాయకులు గౌని భాస్కర్,ప్రముఖ కవి కొమరె సాకి,వార్డు సభ్యులు ఇసం పావని,బానోత్ స్వాతి, మక్కల దుర్గారావు, తమ్మిశెట్టి రాందాస్, తునికిపాటి నాగేంద్ర చారి, బండారి నాగబాబు, యెలగోటి సునీల్,తునికి పాటి అనుష, పొన్నం మహేష్,బానోత్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

- సామాజిక ఉద్యమ విప్లవకారిణి సావిత్రిబాయి పూలే
- బొడ్లాడ గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకన్న





దంతాలపల్లి,జనవరి 3 మేజర్ న్యూస్ (సూర్య):దంతాలపల్లి మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీవో అప్సర్ పాషా, బొడ్లాడ గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకన్న ఆధ్వర్యంలో శనివారం తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాటి కాలంలో మొట్టమొదటి సారిగా పాఠశాలలను ఏర్పాటు చేసి, అందరికీ చదువు నేర్పి, మహిళల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్తని, మహిళలందరూ సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని, గొప్ప సామాజిక ఉద్యమ విప్లవకారిణి సావిత్రిబాయి పూలే అని,సంఘసంస్కర్త అయిన సావిత్రిబాయి పూలే గొప్పతనాన్ని అదేవిధంగా మహిళా చదువుల ఆవశ్యకత గురించి తెలిపారు.అనంతరం బొడ్లాడ గ్రామ సర్పంచ్ వెంకన్న మహిళా ఉద్యోగులను,ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు,బొడ్లాడ గ్రామ వార్డు సభ్యులు జనిగల అంజయ్య,గౌరబోయిన మురళి,జెనిగల రమ, వివో అధ్యక్షురాలు అక్కర రమ,సిఏ రాపాక మహేశ్వరి,నాయకులు గువ్వ లక్ష్మయ్య,కొత్తపెల్లి క్రాంతికుమార్,సుమన్,గుర్రాల సోమిరెడ్డి,ఏఎన్ఎం రోజా, ఆశా వర్కర్ శైలజ,గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిపిఐ శతాబ్ద ఉత్సవాలను జయప్రదం చేయండి

- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి





దంతాలపల్లి, జనవరి 3 మేజర్ న్యూస్ (సూర్య):ఖమ్మం పట్టణంలో ఈనెల 18 న జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాల బారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.శనివారం దంతాలపల్లి మండల కేంద్రంలో జరిగిన సిపిఐ మండల కౌన్సిల్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ 1925 లో కాన్పూర్లో ప్రారంభంచబడిన సిపిఐ పార్టీ నాటి నుండి నేటి వరకు దేశవ్యాప్తంగా అనగారిన వర్గాల హక్కుల కోసం, ప్రభుత్వాలు అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాల పై సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ, దేశ సమగ్రత ,సమైక్యతను,లౌకిక,రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడడంలో అగ్ర భాగంలో నిలుస్తూ, వివక్షత, అణిచివేత లేని సమ సమాజ లక్ష ధ్యేయంగా పనిచేస్తున్న,సిపిఐ శతాబ్ది ఉత్సవాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కన్వీనర్ పోలేపాక వెంకన్న, మురళి,కోటి, వెంకటయ్య, రాములు, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో విగ్రహాలను ధ్వంసం చేసిన దుండగుడు

- తానే ధ్వంసం చేశానని అంగీకరించిన అదే గ్రామానికి చెందిన కొలిపాక లక్ష్మీనారాయణ
- పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన గ్రామస్తులు





దేవరుప్పుల జనవరి 03 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని చిన్నమాడూర్ గ్రామానికి చెందిన కొలిపాక లక్ష్మీనారాయణ గ్రామానికి చెందిన శివాలయంలోకి శుక్రవారం రాత్రి అక్రమంగా ప్రవేశించి హిందు దేవతలను దూషిస్తూ శివాలయంలోని సుబ్రహ్మణ్య స్వామి విగ్రహం, శ్రీకృష్ణుని విగ్రహం, నందీశ్వర విగ్రహం, కుజుడి విగ్రహం, గణపతి విగ్రహం, పార్వతీదేవి విగ్రహం, నాగ ప్రతిమలు, అష్టోత్తర శత లింగం వీటితోపాటు దేవాలయంలోని మైక్ సిస్టం, కరెంటు మోటర్ మొదలగునవి ధ్వంసం చేసి గ్రామ ప్రజలు, బజరంగ్ దళ్ విశ్వహిందూ నాయకుల సమక్షంలో తానే ధ్వంసం చేసినట్టు అంగీకరించాడు. కావున దీని వెనుక ఉన్నటువంటి నిందితులను హిందూ విద్రోహశక్తులను వదిలి పెట్టకుండా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని దేవరప్పుల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు, హిందూ సంఘాలు, గ్రామస్తులు. ఫిర్యాదు స్వీకరించిన స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దుబ్బ రాజశేఖర్ గౌడ్ పెద్దగొని రాజు కాసాని సత్యనారాయణ మడికొండ మహేష్ మడికొండ కరుణాకర్ గుంటి అజయ్ కారుపోతుల సందీప్ అన్వేష్ నాయక్ కంకటి రాహుల్ గ్రామ సర్పంచ్ మైదం జోగేశ్వర్ ముషీగుంపల వెంకటేష్ ఆలయం పూజారి హరికీర్తి నాని శర్మ మురళి కృష్ణ శేషగిరిరావు మాశెట్టి లక్ష్మీనారాయణ మందటి గణేష్ జొన్నల సంతు వంగ దశరథ కెమెడీ చంద్రశేఖర్ కంకటి రాహుల్ తుమ్మల నవీన్ పెండెల వెంకటేష్ పరమేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా లోకానికి సావిత్రిబాయి పూలే ఆదర్శం

- నీర్మాల సర్పంచ్ పల్లెర్ల సంధ్యారాణి నవీన్



దేవరుప్పుల జనవరి 03 మేజర్ న్యూస్ (సూర్య):భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే నేటితరం ఉపాధ్యాయులకు, మహిళలకు ఆదర్శప్రాయమని నీర్మాల సర్పంచ్ పల్లెర్ల సంధ్యారాణి నవీన్ అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని శనివారం దేవరుప్పుల మండలంలోని నీర్మాల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలకు గ్రామ సర్పంచ్ ముఖ్యఅతిథిగా హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా లోకానికి ఆదర్శమని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, మహిళలు విద్యను అభ్యసించేలా ఎనలేని కృషిచేసిన గొప్ప మహిళ సావిత్రిబాయి పూలే అని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కె. అహల్య వార్డు సభ్యులు కె. వెంకమ్మ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

- సరోజినీ దేవి కంటి ఆసుపత్రి వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్



దేవరుప్పుల జనవరి 03 మేజర్ న్యూస్ (సూర్య:సరోజినీ దేవి కంటి ఆసుపత్రి ఫాకో లేజర్ సెంటర్ జనగామ డాక్టర్ సిహెచ్ సృజన్ కుమార్ ఎంబీబీఎస్ ఎంఎస్ నేత్ర వైద్యం (కేఎంసి) కంటి వైద్య శస్త్ర చికిత్సల ప్రత్యేక వైద్య నిపుణుల ఆధ్వర్యంలో ఆదివారం దేవరుప్పుల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఉప సర్పంచ్ నర్ర కోమలత సోమశేఖర్ వార్డు సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పాలకవర్గం ఉచిత కంటి వైద్య శిబిరానికి సంబంధించిన పాంప్లెంట్ ఆవిష్కరించారు. దేవరుప్పుల గ్రామ ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ కోరారు. ఈ వైద్య శిబిరం ఆదివారం ఉదయం 10:00 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చిలుకూరి నరసయ్య తోటకూరి రమేష్ లొడంగి మంజుల గొడిశాల శ్రీను చింత మల్లయ్య కారుపోతుల సందీప్ ధరావత్ బలరాం కార్యదర్శి మధుకర్ కాంగ్రెస్ మండల యూత్ ఉపాధ్యక్షుడు ఉప్పుల అనిల్ సరోజినీ కంటి ఆసుపత్రి సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## శివ ముక్కోటి పౌర్ణమి పురస్కరించుకొని గాయత్రి మృత్యు ఆంజనేయ రుద్ర హోమం



బచ్చన్నపేట జనవరి 03 మేజర్ న్యూస్ (సూర్య)బచ్చన్నపేట మండలం కోన్నే గ్రామంలో శివ ముక్కోటి పౌర్ణమి పురస్కరించుకొని గణపతి సహిత గాయత్రీ మృత్యుంజయ రుద్ర హోమం చేయడం జరిగింది స్థానిక మార్కండేయ స్వామి ఆలయంలో ఆలయ పూజారి కుందారపు విష్ణుమూర్తి మరియు పండితులతో గ్రామ సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్ పాల్గొన్నారు గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో వెలుగొందాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు మరియు ఒకటో వార్డు సభ్యులు కుందార సునీత గోపాల్ పాల్గొన్నారు.

## మహిళా ఉపాధ్యాయులను సన్మానించిన ఏల సుందర్



దేవరుప్పుల జనవరి 03 మేజర్ న్యూస్ (సూర్య):స్త్రీల విద్య కోసం అహర్నిశలు శ్రమించిన గొప్ప సంఘ సేవకురాలు సావిత్రిబాయి పూలే అని బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి, మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శనివారం దేవరుప్పుల మండల కేంద్రంలోని కొత్తవాడ ప్రాథమిక పాఠశాల మహిళ ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు ఎన్. నర్మద ఉపాధ్యాయురాలు జే. సునీత లకు మహిళ ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి వారిని శాలువాలతో ఘనంగా సన్మానించిన బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం విద్య ద్వారా మాత్రమే సమాజంలోని అసమానతలను తగ్గించవచ్చు అని నమ్మి స్త్రీల కోసం అనేక పాఠశాలలు స్థాపించిన సంఘసంస్కర్త అని సావిత్రిబాయి పూలే సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కారుపోతుల సందీప్ ధరావత్ బలరాం పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజ్యసభ ఎంపీ రవిచంద్రను మర్యాదపూర్వకంగా కలిసిన చీన్య తండా నాయకులు



ఇనుగుర్తి, జనవరి 03, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని చీన్య తండా నాయకులు బీఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.పంచాయతీ ఎన్నికల్లో చీన్య తండా సర్పంచ్ గా గెలిచిన సందర్భంగా జాటోత్ హరిచంద్ నాయక్ ను వద్దిరాజు రవిచంద్ర శాలువాతో సన్మానించడం జరిగింది.ఉప సర్పంచ్ గుగులోత్ కవిత సురేందర్, వార్డ్ మెంబర్స్ అజ్మీర లక్ష్మీ బావుసింగ్,గుగులోత్ బిచ్య తదితర నాయకులు ఎంపీ రవిచంద్రకు పుష్పగుచ్ఛమిచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.వారితో పాటు ఎంపీ రవిచంద్రను జాటోత్ వెంకన్న,జరుపుల రమేష్,ఇస్లావత్ భంగ్య,గుగులోత్ రవి,గుగులోత్ రాంజీ,భూక్య కిషన్,భూక్య ఈరు తదితరులు కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు.

# జనవరి 03ను ప్రభుత్వం 'జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం'గా ప్రకటించాలి

- తరతరాల చీకటిని తరిమి వెలుతురై ఉదయించిన అఖండ అక్షర జ్యోతి, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే
- మహిళ హక్కులే మానవహక్కులని నినదించి సనాతన, ఛాందస, మత, సాంఘీక మూఢ దురాచారాల నిర్మూలనకై ఉద్యమించిన సామాజిక వైతాళికురాలు.
- భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా, రచయితగా, సంఘసంస్కర్తగా సమాజ అభ్యున్నతి కోసం సమసమాజ స్థాపన కోసం ఆమె చేసిన పోరాటం చారిత్రాత్మకం
- సావిత్రిబాయి పూలే గారి జన్మదినం ఐన జనవరి 03 ను ప్రభుత్వం 'జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం'గా ప్రకటించాలి
- సామాజిక మార్పుకి, చైతన్యానికి, లింగ సమానత్వానికి విద్యనే ఆయుధం.
- సావిత్రిభాయి పూలే గారి ఆశయ స్వప్నాల్ని నెరవేరుస్తాం
- భారత రాజ్యాంగంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ప్రాథమిక హక్కుగా పొందుపరిచిన విద్యను అందరికి అందేలా కృషి చేస్తాం
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ




లింగాలఘణపురం జనవరి 3 మేజర్ న్యూస్ (సూర్య) : అజ్ఞానపుటంచుల్లో మగ్గుతున్న భారత సమాజంలో తరాల తరాల చీకటిని తరిమి వెలివాడల్లో వెలుతురై ఉదయించిన అఖండ అక్షర జ్యోతి, చదువుల తల్లి సావిత్రి బాయి పూలే గారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ అన్నారు. సావిత్రి బాయి పూలే గారి 195వ జయంతిని పురస్కరించుకుని జనగామ జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, విహెచ్పిఎస్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి సావిత్రిబాయి పూలే గారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించడం జరిగింది. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమానికి ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి సందెన రవీందర్ మాదిగ అధ్యక్షత వహించగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. సామాజిక మార్పుకి, చైతన్యానికి, లింగ సమానత్వానికి విద్యనే ఆయుధమని భావించి, మహిళా వెనుకబాటుకు విద్యలేకపోవడమే కారణమని గ్రహించి, విద్యావ్యాప్తికి అజన్మాంతం కృషి చేసిన గొప్ప మహనీయురాలు సావిత్రిబాయి పూలే గారిని కొనియాడారు. మహిళ హక్కులే మానవహక్కులని నినదించి సనాతన, ఛాందస, మత, సాంఘీక మూఢ దూరచారాల నిర్మూలనకై ఉద్యమించిన సామాజిక వైతాళికురాలని అన్నారు. భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా, రచయితగా, సంఘసంస్కర్తగా సమాజ అభ్యున్నతి కోసం - సమసమాజ స్థాపన కోసం ఆమె చేసిన పోరాటం చారిత్రాత్మకమని తన భర్త జ్యోతిరావు పూలే కి తోడుగా పాఠశాలలను ప్రారంభిస్తూ విద్యావ్యాప్తి కోసం కృషిచేస్తూ సత్యశోధక్ సమాజాన్ని నిర్మించి సామాజిక సాంఘీక దూరచారాలను నిర్మూలించి మన బ్రతుకుల కోసం ఉద్యమించిన క్రాంతి రేఖ అన్నారు.. అలాంటి మహనీయురాలికి సరైన గౌరవం ప్రభుత్వాలు ఇవ్వకపోవడం బాధాకరమని మండిపడ్డారు. సావిత్రిబాయి పూలే గారి జన్మదినమే నిజమైన ఉపాధ్యాయ దినోత్సవమని అందుకు పాలకులు తక్షణమే స్పందించి జనవరి 03 ఆమె జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. సావిత్రి బాయి గారి త్యాగం నడిపిన పోరాటం భావి తరాలకు తెలిసేలా కృషిచేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వారి జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలని కోరారు. భారత రాజ్యాంగంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ప్రాథమిక హక్కుగా పొందుపరిచిన విద్యను అందరికి అందేలా కృషి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలదని, ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తుంటే సహించేది లేదని, విద్యవ్యాప్తి కోసం, వారి ఆశయ స్వప్నాలను సాకారం చేసి, అసమానతలు లేని నూతన సమసమాజ నిర్మాణం కోసం సామాజిక పరివర్తకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో శ్రమిస్తామని, అన్ని వర్గాలను ఏకం చేసి ఉద్యమిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో విహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కుమార్, ఎం ఎస్ పి జిల్లా సీనియర్ నాయకులు గువ్వల రవి మాదిగ, విహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బిర్రు నగేష్, జిల్లా అధ్యక్షులు గడ్డం సోమరాజు, ఎం ఎస్ పి నాయకులు పాకాల కుమారస్వామి మాదిగ, కంతి చరణ్ మాదిగ, మేడ సుధాకర్, పండ్ల బాలనర్సయ్య, జీడిగల్ల విజయ్, బోట్ల యాకుబ్, కృష్ణమూర్తి, రఘు, అనిల్ కుమార్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్పీ పార్టీ యూత్ జిల్లా అధ్యక్షులుగా మంద దిలీప్



జనగామ టౌన్ జనవరి 3మేజర్ న్యూస్ సూర్యజనగామ: తెలంగాణ రాజ్యాధికార పార్టీ స్థాపించిన పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నాపై నమ్మకంతో తెలంగాణ రాజ్యాధికార పార్టీ యూత్ జనగామ జిల్లా అధ్యక్షులు గా బాధ్యతలు అప్పగించిన తెలంగాణ రాజ్యాధి కార పార్టీ అధినేత శ్రీ తీన్మార్ మల్లన్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్స్ సుదగాని హరిశంకర్ గౌడ్, మదం రజినీ కుమార్ యూత్ రాష్ట్ర అధ్యక్షులు బొడ్డుపల్లి చంద్రశేఖర్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి వీరమల్ల అనిల్, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ జిల్లా అధ్యక్షురాలు చెరుకూరి మౌనిక యాదవ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదరి సతీష్ మరియు తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన కార్యదర్శులకు, పార్టీ ముఖ్య నాయకులకు నా ఎన్నికకు సహకరించిన మిత్రులకు అందరికి పేరు పేరు నా నా యొక్క కృతజ్ఞతలు తెలియజేస్తూ మాట్లాడుతూ..యువతను సంఘటితం చేస్తూ , పేదలు నిరుద్యోగులు అన్నగారిన వర్గాల సమస్యలపై ఉద్య మాత్మకంగా పోరాడుతానని చెప్పారు. మల్లన్న అడుగుజాడలో నడుచుకుంటూ గడప గడపకు పార్టీ సందేశాన్ని తీసుకెళ్లి, తెలంగాణలో యువతను ముందుండి నడిపిస్తానని తెలిపారు .

## మహిళా విద్యకు పునాది వేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే

- కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్..
- ఘనంగా జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..



కేసముద్రం,జనవరి 3, మేజర్ న్యూస్ (సూర్య): భారత దేశంలో మహిళా విద్యకు పునాది వేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించు కొని శనివారంకేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం కరస్పాండెంట్ యాకాంతం గౌడ్ మాట్లాడుతూ.. మహిళలకు విద్య లేకుండా సమాజ అభివృద్ధి సాధ్యం కాదన్న ఆలోచనతో ఆమె చేసిన సేవలు నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. మహిళలు విద్య, ఆత్మవిశ్వాసం,ధైర్యంతో ముందుకు సాగాలని, ప్రతి విద్యార్థిని సావిత్రిబాయి పూలే ఆశయాలను ఆచరణలో పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని పూలే సేవలను స్మరించు కున్నారు.

## విద్య సామాజిక మార్పునకు పునాది

- మండల విద్యాశాఖ అధికారి రవికుమార్



గూడూరు జనవరి 3 మేజర్ న్యూస్( సూర్య): మండలంలోని అయోధ్య పురం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో శనివారం రోజున టి పి టి ఎఫ్ గూడూరు మండల శాఖ ఆధ్వర్యంలో నూతన క్యాలెండరు ను మండల విద్యాశాఖ అధికారి జే రవికుమార్ చే ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్య అనేది సామాజిక మార్పునకు పునాది అని సావిత్రిబాయి పూలే నిరూపించారని అటువంటి కార్యక్రమాలను టి పి టి ఎఫ్ ఎల్లప్పుడూ నిర్వహిస్తుందని సమాజంలో మార్పులు రావాలంటే ప్రతి ఒక్కరు బాధ్యతతో ప్రవర్తించాలని చెప్పారు, హక్కులతో పాటు బాధ్యతలు కూడా నిర్వహించినప్పుడే సామాజిక మార్పు ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈక ఆదినారాయణ, ఉదయ్ కిరణ్, శ్రీనివాస్, రాజశేఖర్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళుతున్న నాయకుల ముందస్తు అరెస్టు





జనగామ టౌన్ జనవరి 3మేజర్ న్యూస్ సూర్యఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చలో అసెంబ్లీ ముట్టడిని సందర్భంగా జనగామ జిల్లా జేఏసీ ఆటో యూనియన్ నాయకులను, బి ఆర్ టి యు, సిఐటియు, జాడు ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళుతున్న నాయకులను ముందస్తు అరెస్టు చేసి ఉదయం 5 గంటల నుండి 10 గంటల వరకు పోలీస్ స్టేషన్లో నిర్బందించారు. ఈ సందర్భంగా బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు వేముల నర్సింగం, బి ఆర్ టి యు అనుబంధ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి అంజద్ పాషా, సీఐటీయూ ఆటో యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి బూడిద ప్రశాంత్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మేము అధికారంలోకి వస్తే ఆటో కార్మికులకు సంవత్సరానికి తమ కుటుంబాలు గడవడం కోసం 12 వేల రూపాయలు ఇస్తామని మోసం చేసిందని, ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని చేలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఉంటే దుర్మార్గంగా దుర్మార్గంగా ఆటో కార్మికుల హక్కులను అన్చివేసే పద్ధతిలో అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం ఆటో కార్మికుల హక్కులను కాలరాయడమే అని విమర్శించారు. మహిళలకి ఉచిత బస్సు స్కీం పెట్టి ఆటో కార్మికుల పొట్టలు కొడుతున్నారని, ఆటో కార్మికుల కుటుంబాలు గడవక ఫైనాన్స్, ఆటోలు నడవక కుటుంబాలు దుర్భర జీవితాన్ని గడుపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఫైనాన్స్ కమిటీల వేధింపులతో, ఆర్టిఏ అధికారుల వేధింపులతో, కుటుంబాలను పోషించుకోలేక రాష్ట్రవ్యాప్తంగా వందల మంది ఆటో కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పది లక్షల ఎక్సుగ్రేషియా ప్రకటించాలని, ఆటో కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు నిర్దిష్టమైన అడ్డాలకు స్థలాలు కేటాయించాలని, ఆటో కార్మికుల పిల్లలకి నాణ్యమైన విద్యను అందించడం కోసం చర్యలు తీసుకోవాలని, 50 సంవత్సరాలు పైబడిన ఆటో కార్మికులందరికీ నెలకు 5000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులు తమ హక్కులను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఉంటే ఆటో కార్మికులపై నిర్బంధాన్ని ప్రయోగించి ఎక్కడికి అక్కడ అరెస్టు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. అసెంబ్లీలో ఆట కార్మికుల సమస్యలపై ఇచ్చిన హామీలపై చర్చించాలని ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆల్ ట్రేడ్ ఇండియన్ జెఎసి ఆధ్వర్యంలో సమరసిల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్టియు అనుబంధ ఆటో యూనియన్ మండల అధ్యక్షులు నామాల నర్సింహులు, మండల ప్రధాన కార్యదర్శి ఎస్డి ఉస్మాన్, మాజీ మండల అధ్యక్షులు ఆత్మకూరు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# పంట మార్పిడితో అధిక ఆదాయం

### - జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న

మరిపెడ,జనవరి 03,మేజర్ న్యూస్(సూర్య): గ్రామ గ్రామాన ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ నూతన రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కల్పిస్తూ,ఆయిల్ ఫామ్ ఉజ్వన పంటల సాగు లాభదాయకమని పంటల మార్పిడితో రైతులకు అధిక ఆదాయం వస్తుందని జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు. శనివారం మరిపెడ మండలం లోని పలు గ్రామాలలో సాగు చేస్తున్న ఆయిల్ ఫామ్,మిరప, మామిడి,కూరగాయలు, కొబ్బరి వంటి పలు పంటలను పరిశీలించి ప్రస్తుతం మారుతున్న వాతావరణ పరిస్థితులలో తీసుకోవలసిన మేలైన యాజమాన్య పద్ధతులు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ బూడిద,బూజు తెగులు,తెల్ల దోమ,పేను బంక తదితర రసం పిలిచేవాటి నుండి ఉద్యాన పంటలను సకాలంలో సంరక్షించుకోవాలని తెలిపారు.రైతులు ఎత్తు మడులు,మల్చింగ్,సేంద్రియ ఎరువులు, పెర్టిగేషన్,వేప నూనె పంట మార్పిడి తదితర విషయాలను రైతులు పాటించాలన్నారు. అనంతరం కస్నబోయిన సోమలక్ష్మి,రవి వారి ఆయిల్ ఫామ్ క్షేత్రంలో నూతన రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినారు. మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలని నిత్యం రోగనిరోధిక శక్తికి,ఆరోగ్యంగా ఉండటానికి పోషకాలు అందించే పండ్ల తోటలు జామ,నిమ్మ,అరటి, బొప్పాయి,సీతాఫలం,పనస, నేరేడు, అవకాడో, ఫ్యాషన్ ఫ్రూట్,కూరగాయలు ఆకుకూరలు, మునగా, వెదురు మొదలైనవి సాగు చేయాలని తద్వారా ఎకరానికి లక్ష రూపాయల నికర ఆదాయం పొందొచ్చు అన్నారు.ప్రతి రైతు పొలం గట్టుమీద పొలం చుట్టూ పెరట్లో ఆయిల్ ఫామ్ పండ్ల తోటలో అంతర పంటలుగా డాబాల మీద ఇంటి ముంగిట రోజువారి కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు నూతన రకాల సాగు ప్రో ట్రే లో నారు పెంపకం ఎత్తుమడులు,మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి,ఆముదం,పిండి వాడకం,వేప నూనె, పిచికారి చేయటం పసుపు రంగు అట్టలు వాడకం సిఫారస్ చేసిన ఎరువులు వాడటం పందిరిపై కూరగాయల సాగు ట్రెల్లిస్ మెథడ్ లో టమాట సాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో టిజి ఆయిల్ ఫెడ్ జిల్లా ఇంచార్జ్ సిహెచ్ రాములు,జైన్ యం.ఐ కంపెనీ జోనల్ ఆఫీసర్ ఎస్ భవాని ప్రసాద్,ప్రసాద్ బాబు, ఆగస్టీన్ య,వీరభద్రం,టీజీ ఆయిల్ ఫెడ్ అధికారులు అనిల్,అఖిల్,ప్రకాష్, కోరమండల్ ప్రతినిధులు వెంకన్న,జగన్,రైతులు పాల్గొన్నారు





# కళ్యాణ మండపం చుట్టూ చదునుచేసే పనులను ప్రారంభించిన సర్పంచ్ యాసం సంధ్య రమేష్



నెల్లికుదురు జనవరి 3 మేజర్ న్యూస్(సూర్య) సంక్రాంతి వేడుకలలో స్వామివారి కళ్యాణానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలుగకుండా అభివృద్ధి పనులు చేపడుతున్నామనిసర్పంచ్ సంధ్య రమేష్ అన్నారు. శనివారం మండలంలోని నైనాలలో సంక్రాతి పండుగను పురస్కరించుకొని దేవుని గుట్టవద్ద వేంకటేశ్వరస్వామికళ్యాణంజరిగే కళ్యాణ మంటపం చుట్టూ చదును చేసిమట్టి తోలే పనులను సర్పంచ్ యాసం సంధ్య రమేష్ ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ సంక్రాంతిపండుగ కు దేవుని గుట్టవద్ద అత్యంత వైభవంగా జరిగే వెంకటేశ్వరస్వామి కల్యాణనికి ప్రజలు అధికసంఖ్యలో హాజరు అవుతున్నందున వారి సౌకర్యార్థం కల్యాణ మంటపం చుట్టూ ఉన్న చెట్లను తొలగించి మట్టి పోసి చదును చేసే పనులకు దాతలుగా గ్రామ ఉపసర్పంచ్ పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్, బందారి కరుణాకర్, ట్రాక్టర్ దాతలు 1 వ వార్డ్ సభ్యులు ఆకుల యాకయ్య,దాసరి యాకయ్య, ఆకుల అనిల్, ఆకుల వెంకటేష్,లు వీరికి వీరి కుటుంబసభ్యులకు ఆవెంకటేశ్వర స్వామి కరుణా కటాక్షములు మెండుగా ఉండాలని సర్పంచ్ యాసం సంధ్య రమేష్ ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉపేందర్,వార్డ్ సభ్యులుగిరిశెట్టి కరుణ,శివర్ల ఎలేంద్ర,యాసం వెంకటేశ్వర్లు, బొడ్డు విజయ్ కుమార్,ఆకుల వెంకటేష్, ఆకుల జ్యోతి, నారాబోయిన రమ, ఏర్పుల శృతి సరేష్, ఆవుల సాయిమల్లు, బత్తిని అజయ్,ఆకుల సురేష్, విక్కీ తదితరులు పాల్గొన్నారు.

# సంతలో దొంగల హల్‌చల్

### - సెల్ ఫోన్ల చోరీ
### - విలువైన సెల్ ఫోన్లు వారి టార్గెట్





దంతాలపల్లి,జనవరి 3 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం నిర్వహించే వారంతపు సంతలో సెల్ ఫోన్ దొంగలు హల్ చల్ చేస్తున్నారు. సెల్ ఫోన్లతో పాటు మహిళల పర్సులను అపహరిస్తున్నారు. ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జనవరి 2న శుక్రవారం నిర్వహించిన వారాంతపు సంతలో పలువురు సెల్ ఫోన్లతో పాటు పర్సులు అపహరణకు గురైనట్లు తెలిపారు.గతంలో కూడా అనేక సెల్ ఫోన్లు చోరీకి గురైనప్పటికీ అవి దొరకకపోవడం ఆశ్చర్యకరమని,నిఘా నేత్రాలు లేకపోవడం దొంగతనాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని అంటున్నారు. ప్రతి శుక్రవారం జరిగే కూరగాయల సంతకి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, చిరు ఉద్యోగులు,ఉద్యోగులు,అంగన్వాడీ సిబ్బంది తదితరులు వారానికి సరిపడ కూరగాయలు కొనడానికి వస్తుంటారు.వీరు కూరగాయలు కొంటున్న క్రమంలో అదే ఆదులుగా భావించి గుర్తు తెలియని దొంగలు సెల్ ఫోన్లను దొంగతనం చేస్తున్నారు.సెల్ ఫోన్లు అపహరణకు గురైన బాధితులు వెంటనే స్థానిక మీ సేవ కేంద్రాలకు వెళ్లి వారి సిమ్ములను బ్లాక్ చేయించి అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు.సంత రోజు నిఘా పెంచి దొంగతనాలు జరగకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# తైక్వాండోలో అద్భుత విన్యాసం

- 'లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్'లో స్థానం సంపాదించిన లెఫ్టినెంట్ బోజ్జం సాకేత్ కుమార్
- మార్షల్ ఆర్ట్స్‌లో సరికొత్త చరిత్ర..
- లిమ్కా బుక్ విజేతగా మన విద్యార్థి!
- ఘనంగా సన్మానించిన సర్పంచ్ నర్సింగ రామకృష్ణ



లింగాలఘణపురం జనవరి 3 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామానికి చెందిన బోజ్జం కుమార్ కుమారుడు, లెఫ్టినెంట్ బోజ్జం సాకేత్ కుమార్, అసోసియేట్ ఎన్సీసీ అధికారి (ఏఎన్ఓ) జాతీయ స్థాయి తైక్వాండో ఈవెంట్‌లో విశేష ప్రతిభ కనబరిచి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సాధించారు. 10 రాష్ట్రాల నుంచి 927 మంది పాల్గొన్న ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో, ఆయన భాగస్వామ్యంతో 8,55,460 రౌండ్‌హౌస్ కిక్స్ పూర్తి చేయడం ద్వారా ఈ ఘనత సాధించారు. ఈ విజయానికి గుర్తింపుగా నెల్లుట్ల సర్పంచ్ నర్సింగ రామకృష్ణ లెఫ్టినెంట్ బోజ్జం సాకేత్ కుమార్‌ను ప్రశంసించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని అశోక్ కుమార్ గౌడ్, వార్డు సభ్యులు బొజ్జం సునీత ప్రభాకర్ , కొత్తకొండ గంగాధర్, గౌరిగి రాజు, బొజ్జం లక్ష్మణ్, గౌంగళ్ళ వెంకటయ్య ఉన్నారు.

## బాధిత కుటుంబానికి క్వింటా బియ్యం అందజేత

**– ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రచార కార్యదర్శి దుండి వెంకటేశ్వర్లు**





దంతాలపల్లి, జనవరి 3 మేజర్ న్యూస్ (సూర్య): (ప్రభన్యూస్) :మండలంలోని నిదానపురం గ్రామానికి చెందిన నిరుపేద దుండి పుల్లయ్య ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాన్ని శనివారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రచార కార్యదర్శి దుండి వెంకటేశ్వర్లు పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి,ప్రఘాడ సానుభూతిని తెలిపారు. అనంతరం మృతిని బార్య ఐలమ్మ,కుమారులు సోమయ్య,తిరుపతి లకు క్వింటా సన్న బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సోదరుడైన సైదులుతో కలసి తన తండ్రి క్రి .శే వీరస్వామి జ్ఞాపకార్థంగా బియ్యం అందించామని,నిదానపురం గ్రామమే కాకుండా చుట్టుపక్కల గ్రామాల్లో నిరుపేద కుటుంబాలకు సంబంధించిన వారు చనిపోయినప్పుడు వారి కుటుంబాలకు తమ వంతు సహాయంగా ప్రతి ఒక్కరికి ఒక క్వింటా చొప్పున బియ్యాన్ని ఇస్తున్నామని, వృద్ధులకు దుప్పట్లు,పండ్లను పంపిణీ చేశామని,రాబోవు రోజుల్లో ఇంకా అనేక సేవా కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ దుండి ఐలయ్య,దుండి శ్రీను,కాగు సతీష్, మోర సోమేష్ పాల్గొన్నారు.

## రైతాంగానికి వ్యవసాయ కార్మికులపై ఆర్థిక భారాన్ని మోపుతున్నారు

**- జిల్లా కార్యదర్శి గుణగంటి రాజన్న**




నెల్లికుదురు జనవరి 3 మేజర్ న్యూస్(సూర్య) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకుఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుణగంటి రాజన్నఅన్నారు. శనివారం మండల కేంద్రంలోనివిశ్రాంత భవనంలో సిపిఎం మండల కమిటీఆధ్వర్యంలో మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు అధ్యక్షతనఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా గుణగంటి రాజన్న పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు ఉచిత ఎరువు పురుగు మందులు అందిస్తారనిచెప్పి, రైతులకుఅన్యాయం జరిగే నాలుగులేబర్ కోడ్ చట్టాలు తెచ్చి రైతంగాన్ని ఇబ్బందులో ముంచుతుందని, ప్రభుత్వం రంగసంస్థలను బడాబడాపెట్టబడుదారులకు కట్టబెడుతూ అప్పుల పాలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం ముందంజలో ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలంచెందారని, రైతంగానికి వ్యవసాయ కార్మికులపై ఆర్థిక భారాన్ని మోపుతున్నారని దుయ్యబట్టారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు పేదలకు అందే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయడానికి పెద్ద కుట్ర చేస్తుందని తక్షణమే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పెరుమండ్ల బాబుగౌడ్,తోట నరసయ్య,పుల్లయ్య,భూక్య బిక్షపతి,బండ వెంకన్న, నలమాసయాకాంతం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రోజురోజుకీ పెరిగిపోతున్న చలి

**- చలి తీవ్రతతో విద్యార్థుల ఇబ్బందులు**

**- సరైన సౌకర్యాలు అందించాలంటూ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్న హాస్టల్ విద్యార్థులు**







నెల్లికుదురుజనవరి 3 మేజర్ న్యూస్(సూర్య) రోజురోజుకు చలి తీవ్రత పెరిగిపోవడంతో ఉష్ణోగ్రత కనిష్ట స్థాయికి చేరుతుందని,సాయంత్రం నాలుగు గంటల నుంచిచలి తీవ్రత పెరుగుతోందనిఉదయం 10 అయినా చలి వదలకుండా ఉంటున్న నేపథ్యంలో హాస్టల్లో నివసిస్తున్న విద్యార్థులకు చలి తీవ్రతతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలోని బాలుర వసతి గృహంలోరూములలో కిటికీలకు తలుపులులేక, దోమలతో ఇబ్బంది పడుతూ చలి తీవ్రతను తట్టుకోలేకకిటికీలకు పరదాలు రేగుకంపలు అడ్డుగా పెట్టుకుంటూ విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ఉదయం కాగానేపాఠశాలకు వెళ్లాలని ఆత్రుతతో చలికి వణుకుతున్న నేపథ్యంలో విద్యార్థులు ఇబ్బందిని చూడలేక,మధ్యాహ్నం భోజనం వండే గిన్నెలలో నీరు వేడిచేసిస్నానాలకు సిద్ధం చేస్తున్నారు. విద్యార్థులుచదువులలో దృష్టి పెట్టాలంటే ఎటువంటి ఇబ్బందులు వారిక ి కలగకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. భోజన సమయంలో వర్షం వచ్చినప్పుడు, కోతుల బెడద ఎక్కువై భోజనం చేసే పరిస్థితి లేకుండా పోతుందని, భోజనం చేయడానికి డైనింగ్ హాల్ షెడ్ ఏర్పాటు చేయాలని,ప్రతి ఏడాది అందించేలాగా దుప్పట్లు అందలేదని పాతదుప్పట్లు పల్చబారాయని, ప్రభుత్వంఅధికారులు స్పందించి దుప్పట్లు,హాస్టల్ కిటికీలకుతలుపులు పెట్టించాలని విద్యార్థులు కోరారు.

## స్వెట్టర్ల పంపిణీ చేసిన బుడిగే సతీష్ గౌడ్



గూడూరు జనవరి 3 మేజర్ న్యూస్( సూర్య): మండలంలోనిమట్టెవాడ గ్రామపంచాయతీ పరిధిలోని దొరవారి తిమ్మాపురం గ్రామంలో నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుడిగె సతీష్ గౌడ్ స్వెట్టర్ లను అందించారు. నిరుపేదలను చలి తీవ్రత నుంచి ఆదుకోవడానికి వీటిని అందించినట్లు ఈ సందర్భంగా సతీష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మట్టేవాడ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు, వాసం వీరస్వామి, హనుమాన్ తండ సర్పంచ్ అజ్మీర రమేష్ నాయక్, భూపతి శ్రీను, ధనసరి రమేష్, పెనుక మహేందర్, శ్రావణ్ కుమార్, శ్రీధర్ శర్మ, ఈసం గణేష్, పూణెం లోకేష్, సురనేని మనీ పటేల్, పూణేం సాయిరాం, మరియు ముఖ్య కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొడవటూరు సిద్దేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు



బచ్చన్నపేట జనవరి 03 మేజర్ న్యూస్ (సూర్య)శ్రీ సిద్దేశ్వర స్వామి దేవస్థానం నందు హుండీ లెక్కింపు జరుపగా రూపాయలు 3,96,730. రావడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో వంశీ . ఇన్స్పెక్టర్ నల్గొండ నిఖిల్, ప్రధాన అర్చకులు ఓం నమశ్శివాయ, చైర్మన్ మల్లారెడ్డి, ధర్మకర్తలు నిమ్మ కరుణాకర్ రెడ్డి, రామకృష్ణ, శివ రాములు, రాజయ్య, వెంకటయ్య మరియు గ్రామ సర్పంచ్, నీల కవిత మరియు గ్రామ కార్యదర్శి రూప అర్చక సిబ్బంది గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు




లింగాలఘణపూర్ జనవరి 3 మేజర్ న్యూస్ (సూర్య) : వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ జనగామ జిల్లా అధ్యక్షుడు నల్ల రాహుల్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు మంగళంపల్లి రాజు పాల్గొని వారు మాట్లాడుతూ ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళ చైతన్య మూర్తి సమాజంలో రుగ్మతలు రూపుమాపడానికి విశేష కృషి చేసిన సామాజికజ్ ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వారికి ఘనంనివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరేష్, వెంపటి అజయ్, నల్ల సుధీర్, రాజు, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే – పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్



గూడూరు జనవరి 3 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని సీతానగరం గ్రామపంచాయతీ పరిధిలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో సావిత్రిబాయి 195వ జయంతి ఘనంగా జరుపుకున్నారు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి దేవేందర్ మాట్లాడుతూ అణగారిన వర్గాలకు విద్య ను అందించాలనే ఆశయంతో దేశంలోనే అమ్మాయిల కోసం మొదటి స్కూల్ పెట్టిన సామాజిక ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అనే జనవరి 3 సావిత్రి బాయి పూలే జన్మదినంను "మహిళా ఉపాధ్యాయ దినోత్సవం" గా జరుపుకోవాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిందనిఈ మేరకు మహబూబాబాద్ జిల్లా,గూడూరు మండలం సీతానగర్ ప్రాథమిక పాఠశాలలో సావిత్రి బాయి పూలే "చిత్ర పటానికి నివాళులు" అర్పించి, పాఠశాలలో పని చేస్తున్న మహిళా ఉపాధ్యాయూరాలు చర్ప.దేవి ని సహచర అంగన్వాడి సిబ్బందితో కలసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. అనంతరం సన్మాన గ్రహీత సహోపాద్యురాలు చర్ప దేవి మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే ను ఆదర్శంగా తీసుకొని ఉపాధ్య వృత్తిలో చాలా మంది మహిళా ఉపాధ్యాయులు వస్తున్నారని ఆమె జీవితం పలువురికి ఆదర్శం అని,సన్మానం చేసి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు చర్ప దేవి,అంగన్వాడి టీచర్‌లు చుంచు శ్రీలత,ధరంసోతు కమల పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్ ను కలిసిన తెలంగాణ ఉద్యమకారుడు కత్తుల సుధాకర్



దేవరుప్పుల జనవరి 03 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల నూతన తహసీల్దార్ మహమ్మద్ అస్ఫక్ అహ్మద్ ను తహసీల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ ఉద్యమకారుడు కత్తుల సుధాకర్ బహుజన తెలంగాణ వేదిక రాష్ట్ర కార్యదర్శి పడమటింటి యేసు పాదం.

## గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సర్పంచ్ ఆల్వాల నర్సింగరావు



బచ్చన్నపేట జనవరి 03 మేజర్ న్యూస్ (సూర్య)గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మండల కేంద్రంలోని వార్డులలో పారిశుధ్యం పనులు చేపడుతున్నామని బచ్చన్నపేట సర్పంచ్ అల్వాల నర్సింగరావు,అన్నారు. శనివారం 9వ వార్డు పరిధిలోని తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారిలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని జెసిబితో తొలగింపజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ ఆల్వాల నర్సింగరావు మాట్లాడుతూ గ్రామంలో వార్డులన్ని శుభ్రంగా ఉంచాలనే ఉద్దేశంతో రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం పెరిగిపోవడంతో,ముళ్లపొదలను,వ్యర్థాలను తొలగించమన్నారు.మురికి కూపంగా మారిన రహదారిని శుభ్రం చేయించడం పట్ల 9వ వార్డు ప్రజలు మరియు రాకపోకలు సాగించే స్థానికులు సంతోషం వ్యక్తం చేసారు.ఆయన వెంట సిబ్బంది మురళి,అశోక్, సాంబశివ, దండుగుల నరసింహులు , భావండ్ల పల్లి ప్రశాంత్, పాల్గొన్నారు.

## జడ్పిహెచ్ఎస్ లో సావిత్రిబాయి జయంతి వేడుకలు



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ,జనవరి 3.సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా జడ్పిహెచ్ఎస్ బయ్యారం బాలుర పాఠశాలలో సావిత్రిబాయి జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎచ్ఎం దేవేంద్ర చారి మాట్లాడుతూ ఈ దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని ఆమె అట్టడుగు వర్గాల ప్రజలకు ప్రజల్లో అక్షర జ్యోతిలు వెలిగించిన గొప్ప దివ్వె అని కీర్తించారు.తదుపరి పాఠశాలలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయురాలైన అరుణ,శోభ కుమారీ,సునీత ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ధనుంజయ,రామేశ్వరరావు,వడ్డే బోయినశ్రీనివాస్,బెల్లి లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, హాథిరాం,విజయ,నజీమా,సైదమ్మ, పాఠశాల విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యార్థుల భద్రతపై రాజీలేదు

- విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలి
- విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి
- స్టేషన్ ఘనపూర్ ఆర్డీఓ డిఎస్ వెంకన్న



కొడకండ్ల,జనవరి 03 మేజర్ న్యూస్ (సూర్య)విద్యార్థుల భద్రత పట్ల రాజీపడే ప్రసక్తే లేదని స్టేషన్గన్పూర్ ఆర్డీవో డి.ఎస్ వెంకన్న అన్నారు. బుధవారం రాత్రి ఎస్టీ హాస్టల్లో విద్యార్థిపై దాడి జరిగిన ఘటన నేపథ్యంలో శనివారం ఆర్డిఓ వెంకన్న ఎస్టి హాస్టల్ ను సందర్శించారు. ఘటన వివరాలను విద్యార్థులు, సిబ్బంది, వార్డెన్ లతో వేర్వేరుగా మాట్లాడి తెలుసుకున్నారు. హాస్టల్ గదులు, ఆవరణ, రికార్డులను పరిశీలించారు. విద్యార్థులు సోదర భావంతో, ఐక్యమైత్యంతో మెదలుతూ చదువులో రాణించాలని తెలిపారు. జరిగిన ఘటనలో సిబ్బంది ఫిర్యాదుతో నిందితుడు పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఘటనపై విచారణ జరుగుతోందని విద్యార్థుల భద్రత పట్ల రాజీపడే ప్రసక్తే లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కోల చంద్రమోహన్, హాస్టల్ వార్డెన్, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా 195వ సావిత్రిబాయి పూలే జయంతి



గూడూరు జనవరి 3 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని మచ్చర్ల గ్రామపంచాయతీ పరిధిలోని బేతంచర్ల జిపిఎస్ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముయ్యబోయిన వెంకన్న ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతిని ఘనంగా నిర్వహించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశ తొలి గురువు సమాజ సుధా కురాలు మరియు మహిళా హక్కుల పోరాటానికి మార్గదర్శకురాలు 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని ఆమె జన్మించారని సావిత్రిబాయి తల్లి లక్ష్మి తండ్రి కాండోజి నేవేషేపాటిల్ ఆమె కాలంలో మహిళల విద్యాపరంగా వెనుకబాటు పరిస్థితిని మార్చేందుకు కృషి చేసింది. సావిత్రిబాయి పూలే భారతదేశానికి చెందిన గొప్ప సామాజిక సంస్కర్త విద్య ద్వారానే సమాజంలో గొప్ప మార్పు వస్తుందని విద్యార్థులకు తెలియజేశారు. ఉపాధ్యాయులు సుంచ లక్ష్మయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## రవాణా శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం






జనగామ టౌన్ జనవరి 3మేజర్ న్యూస్ సూర్యజనగామ జిల్లా జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు ( జనవరి 01 నుండి జనవరి31) లలో భాగంగా ఈరోజు జనగామ జిల్లా రవాణా శాఖ వారి ఆధ్వర్యంలో రవాణా శాఖ కార్యాలయం–జనగామ లో లారీ, క్యాబ్ మరియు ఆటో డ్రైవర్లకు ఉచిత వైద్య శిబిర కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డ్రైవర్లకు హెల్త్ చెకప్, రక్త పరీక్షలు మరియు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో జనగామ రవాణా అధికారి, డి ఎం హెచ్ ఓ మల్లికార్జున్, జిల్లా ఆర్టిఏ మెంబర్ అభి గౌడ్, ఏఎం విఐ లు మహేష్ గౌడ్, శ్వేత మరియు వైద్య సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుంచి పలువురిపై సస్పెన్షన్ వేటు




పెద్దవంగర: జనవరి 3, (సూర్య న్యూస్ ): ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు కాకుండా వ్యతిరేకంగా పనిచేసేన పోచంపల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులు సుదగాని మనోహర్, కుందూరు వరప్రసాద్ రెడ్డి రసాల వెంకన్న లను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కనుకుంట్ల వెంకన్న, రాసాల సమ్మయ్య, యాకయ్య, యాకాంబ్రం తదితరులు ఉన్నారు

# పొలంబాట వదిలి యూరియా బాట పట్టిన రైతన్న



ఆత్మకూర్, జనవరి 03, మేజర్ న్యూస్ (సూర్య): యూరియా కోసం రైతులకు పాట్లు తప్పడం లేదు. ఖరీఫ్ సీజన్లో ఏ విధంగా అయితే యూరియా కోసం ఇబ్బందులు పడ్డారో తిరిగి రబీ లో కూడా అవే బాధలు ఎదురవుతున్నాయి. ఆత్మకూరు మండలం పెంచికలపేట పిఏసిఎస్ గోదాం ఎదుట యూరియా కోసం రైతులు ఉదయం నాలుగు గంటల నుంచి పడిగాపులు కాశారు. అయితే ఎకరానికి ఒక యూరియా బస్తా ఇవ్వడంతో రైతులు నాన ఇబ్బందులకు గురవుతున్నారు. పంటకు అదునుకు యూరియా వేయకపోతే పంట దిగుబడి రాక అప్పుల పాలు అయ్యే అవకాశాలు ఉన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఐదారు ఎకరాలు ఉన్న రైతులు యూరియా అందక వారం రోజుల నుంచి గోదాం వద్దనే పడిగాపులు కాస్తున్నారు. ముంజేత నాట్లు వేసి యూరియా కోసం ఎదురుచూస్తున్న రైతులు కొందరైతే ఆలస్యంగా నార్లు పోసిన రైతులు దుక్కులు దున్ని నాట్లు వేసేందుకు కూలీలను సమకూర్చుకునే పనిలో నిమగ్నమై ఉన్నారు. యూరియా బస్తాలు రావడంతో ఆయా పనులను పక్కన పెట్టి యూరియా కోసం సొసైటీ కార్యాలయం ముందు గంటల తరబడి క్యూలో నిలుచోవాల్సి వస్తుంది .రైతులకు సక్రమంగా పంపిణీ చేయడంలో ఎందుకు విఫలమవుతున్నారో అని రైతుల ప్రశ్నిస్తున్నారు. పైగా రైతులు దోమ్మి చేస్తున్నట్టుగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి పంపిణీ చేయడంలో కూడా పూర్తిగా విఫలమవుతున్నారని రైతులు అధికారులపై మండిపడుతున్నారు. ఆన్లైన్ యాప్ ద్వారా బుక్ చేయించి రైతులకు యూరియా పంపిణీ చేస్తామని చెప్పిన అధికారులు మరల పాత పద్ధతిలోనే యూరియా పంపిణీ చేస్తున్నారు. యూరియా పంపిణీ వ్యవహారంలో సంబంధిత అధికారులు రైతులకు సమాచారం ఇవ్వడంలో విఫలమవుతున్నారని వ్యవసాయ శాఖ అధికారులపై రైతులు తీవ్ర అగ్రం వ్యక్తం చేస్తున్నారు.

# గ్రామస్థాయి ముగ్గుల పోటీలకు విశేష స్పందన

**– ఈ నెల 6న మండల స్థాయి ముగ్గుల పోటీలు**



భీమదేవరపల్లి, జనవరి 03(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. జనవరి మాసం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మండలంలోని ముత్తారం మహిళ గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో ఈ పోటీలు ఏర్పాటు చేయగా, మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. పోటీల్లో ప్రతిభ చూపిన మహిళలకు గ్రామ సర్పంచ్ ఊరడి భారతి జైపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ మాట్ల హరికుమార్ చేతుల మీదుగా మొదటి, రెండో, మూడవ బహుమతులతో పాటు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. విజేతలలో ఐదుగురు మహిళలను మండల స్థాయి ముగ్గుల పోటీలకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 6న మండల స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఊరడి భారతి జైపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ మాట్ల హరికుమార్, వార్డు సభ్యులు మ్యాక నరేష్, కొర్ర తిరుపతి, కడారి ప్రభాస్, దొండ మౌనిక, రేణికుంట్ల సందీప్, పాఠశాల ఉపాధ్యాయులు ప్రియదర్శిని, వివో అధ్యక్షురాలు మాడుగుల నిర్మల,వివోఏ సోని, గ్రామస్తులు పాల్గొన్నారు.

# యుపిఎస్ బేరువాడలో ఉపాధ్యాయినీలకు ఘన సన్మానం



కేసముద్రం, జనవరి 3, మేజర్ న్యూస్ (సూర్య):సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను కేసముద్రం మండలంలోని బేరువాడ ప్రాథమికోన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీరం జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం బీరం జనార్ధన్ రెడ్డి ఉపాధ్యాయులతో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పిం చారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు బీరం జనార్దన్ రెడ్డి అధ్యక్షతన పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోనె శ్రీలత, గుడిపల్లి శ్రీలత లను సర్పంచ్ చేతుల మీదుగా ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా సర్పంచ్ విజయలక్ష్మి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి అన్నివేళలా కృషి చేస్తానని, విద్యార్థుల సంఖ్య పెంచడానికి నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఈసం విజయలక్ష్మి ని పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఈసం లక్ష్మీనారాయణ,ఉపాధ్యాయులు రాజు, ఫైజుద్దీన్, రాహుల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నీరుకుళ్ళలో ఘనంగా సావిత్రి బాయి పూలే 195 వ జయంతి ఉత్సవం



ఆత్మకూరు జనవరి 3, మేజర్ న్యూస్ (సూర్య): శనివారం ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణ కమిటీ అధ్యక్షులు పిట్టల రాజమౌళి అధ్యక్షతన సావిత్రిబాయి పూలే 195 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో సోషల్ సైంటిస్ట్ మేడ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా గ్రామ పాలక మండలి మరియు మహిళలతో స్త్రీలను గౌరవించుకుందాం, స్త్రీలను కాపాడుకుందాం, స్త్రీలను చదివించుకుందాం అని ప్రతిజ్ఞ చేయించి, ఈ దేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని ప్రతీ ఒక్కరు వారి మార్గంలో నడవాలి అంటే అందరూ చదువుకోవాలి అని అప్పుడే స్త్రీల పరిస్థితులు మెరుగుపడుతాయని పిలుపునిచ్చారు. అందరికి సమాన అవకాశాలు కల్గినపుడే సావిత్రిబాయి కలలు కన్న సమాజం సాకారం అవుతుందని పేర్కొన్నారు. నీరుకుళ్ళ గ్రామ సర్పంచ్ తడక నీరజ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ రోజు మేము చదువుకొని ఈ పదవులు చేపట్టినాము అంటే కేవలం సావిత్రిబాయి వల్లనే అని చెప్పారు, పెంచికలపేట సర్పంచి మందపెల్లి మరియా ప్రసాద్ మాట్లాడుతూ మనకు చదువు నేర్పిన గురువును ఎలా మరచిపోమో మన చదువుల తల్లిని కూడా మరవకూడదని అన్నారు. కేశవాపురం సర్పంచ్ రమ రమేష్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గారి జయంతిలో పాల్గొనడం మాకు గర్వకారణంగా ఉన్నదని చెప్పారు. జిల్లా ప్రజాపరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్మలా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతి రోజును మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం ఆనందంగా ఉన్నదని పేర్కొన్నారు. మహిళలు మరియు విద్యార్థుల చేత కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నీరుకుళ్ళ పంచాయతీ కార్యదర్శి జితేందర్ రెడ్డి, నీరుకుళ్ళ గ్రామ ఉప సర్పంచి కిన్నెర ప్రేమ్ చందు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచి అర్శం బలరాం, పెంచికలపేట మాజీ ఎంపీటీసీ మందపెల్లి రవీందర్, పాఠశాల ఉపాధ్యాయులు మరియు నీలం రాజు, పొనుగోటి సత్యం, న్యాతని ప్రవీణ్, అర్శం కుమార్, సూరం రాధ, మహిళా సంఘాల నాయకులు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు..

# గోపా ఆధ్వర్యంలో గౌడ సర్పంచులకు, ఉపసర్పంచులకు ఘన సన్మానం







నర్సింహులపేట జనవరి 3 సూర్యా మేజర్ న్యూస్. గోప ఆధ్వర్యంలో గౌడ సర్పంచులకు, ఉపసర్పంచులకు ఘన సన్మానం. శుక్రవారం అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ గోపా మహబూబాబాద్ జిల్లా లోని తొర్రూర్ పట్టణంలోని వికాస్ స్కూల్లో గోపా ఆధ్వర్యంలో గౌడ్ సర్పంచులకు, ఉప సర్పంచ్ లకు ఘన సన్మానం చేశారు. కార్యక్రమం లో ముంగిమడుగు సర్పంచ్ దొంతు శారదారవి మరియు ఉపసర్పంచ్ దొంతు మహేష్ ని సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గోపా జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి పై కేసు నమోదు

దేవరుప్పుల జనవరి 03 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల గ్రామ పరిధి వాగు నుండి ఇందిరమ్మ ఇండ నిర్మాణానికి కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక ఎమ్మార్వో మహమ్మద్ అస్ఫక్ అహ్మద్ ఇసుక రవాణా చేయు ట్రాక్టర్లకు కొడకండ్ల మండలంలోని నర్సింగాపురం గ్రామానికి దేవరుప్పుల వాగు నుండి అనుమతులు ఇవ్వగా ట్రాక్టర్ డ్రైవర్లు ఇసుక రవాణాకు మండల కేంద్రానికి చెందిన దాదాసాహెబ్ కాలనీ సమీపంలోని వాగు వద్దకు వెళ్లి ఇసుక రవాణా చేస్తుండగా అట్టి ప్రదేశానికి వెళ్ళిన దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను అడ్డుకొని అనుమతులు ఇచ్చిన ఎమ్మార్వో ను అసభ్య పదజాలంతో దూషించి అనంతరం ఎమ్మార్వో కార్యాలయం ముందు బైఠాయించి కార్యాలయ సిబ్బంది విధులకు ఆటంకం కలిగించారని రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు స్థానిక పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ సృజన్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సావిత్రిబాయి పూలే పుట్టినరోజే మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం



ఆత్మకూరు జనవరి 03, మేజర్ న్యూస్ (సూర్య):శనివారం ఆత్మకూరు మండలంలోని మహాత్మా జ్యోతిబా పూలే పెద్దాపూర్ బాలికల పాఠశాలలో సావిత్రి బాయి పూలే జన్మదినం ను పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ అనిత , సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు చంద్రకళ మరియు రజిత లు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే దేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయూరాలు.తాను తన భర్త జ్యోతి బా పూలే తో కలిసి  అంటరానివారికోసం పాఠశాలను స్థాపించి విద్యను అందించారు. వారి జీవితం సమాజ అభివృద్ధి కోసం అంకితం చేశారు. సావిత్రి బాయి పూలే దేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త,రచయిత్రి అని తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సేవలను గుర్తించి వారిని శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



నెల్లికుదురు జనవరి 3 మేజర్ న్యూస్(సూర్య) అక్షర ఆయుధంతో సమాజాన్ని మార్చి,మహిళలలో స్ఫూర్తి నింపిన దీరవనిత సావిత్రిబాయి పూలే అని మండల విద్యాశాఖ అధికారి ఆంగోత్ రాందాస్ అన్నారు.శనివారంమండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో సావిత్రిబాయిపూలే జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసినఅనంతరం మహిళా సిఆర్పిలు బయలు కవిత జంపాల కవిత లను శాలువలతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గొప్పసంఘసంస్కర్త అని అన్నారు. ఆమె భారతదేశపు మొట్టమొదటిమహిళాఉపాధ్యాయురాలు గొప్పకవిత్రి అగ్రగామి సామాజిక సంస్కర్త అని కొనియాడారు.మహిళా సాధికారిక కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయురాలని అన్నారు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎస్ హెచ్ఎం విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు హెచ్ నరేందర్,లింగారెడ్డి,సైదులు భాష, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, వెంకన్న,కుమార్, రమేష్,నవీన్,ఉపేందర్, బొజ్జ మురళి,ఎమ్ఐఎస్ కోఆర్డినేటర్ ఎం సుధాకర్, కంప్యూటర్ ఆపరేటర్ హెచ్ ఉపేందర్, సిఆర్పిలు బి వీరస్వామి,బి కవిత,జే కవిత,మెసెంజర్ ఆర్ యాకయ్య పాల్గొన్నారు.

## జిల్లాలో సమృద్ధిగా యూరియా నిల్వలు

### -జిల్లా వ్యవసాయ అధికారి సరిత



కురవి,జనవరి 3,మేజర్ న్యూస్ (సూర్య):జిల్లాలో సమృద్ధిగా యూరియా నిల్వలు ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి సరిత అన్నారు.శనివారం కురవి  మండల కేంద్రంలోని ఎఫ్ ఎస్ సి ఎస్ వద్ద యూరియా పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి సరిత పర్యవేక్షించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు యూరియా లేదని యూరియా కొరత ఉన్నదని అపోహ పడవద్దని అన్నారు.రైతులు అవసరం మేరకు యూరియా తీసుకున్నట్లయితే తదుపరి రైతులకు కూడా ఇబ్బంది లేకుండా అందుతుందని ఎవరు ఆందోళనతో అధికంగా బస్తాలు కొనుగోలు చేసి నిల్వ ఉంచుకోరాదని కోరారు. రైతులకు ఇబ్బంది కలగకుండాత్రాగునీటిని కుర్చీలను పంపిణీ కేంద్రం వద్ద ఏర్పాటు చేయాలని ఎస్ ఎస్ సి ఎస్ సీఈవో జితేందర్ కు సూచించారు.కార్యక్రమంలో సాంకేతిక వ్యవసాయ అధికారి శ్రీదేవి మండల వ్యవసాయ అధికారి గుంటక  నరసింహారావు పాల్గొన్నారు.

## మహిళల విద్య కోసం కృషిచేసిన సావిత్రిబాయి పూలే

### – ఎల్ఎఫ్ఎల్ హెచ్ ఎం కళ్లెం వీరారెడ్డి



కేసముద్రం,జనవరి 3, మేజర్ న్యూస్ (సూర్య): భారతదేశంలో మహిళల విద్య కోసం సావిత్రిబాయి పూలే అహర్నిశలు కృషి చేశారని కేసముద్రం మండలం కల్వల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు కళ్లెం వీరారెడ్డి అన్నారు.మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను కల్వల ప్రాథమిక పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయినీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యా యులు కళ్ళెం వీరారెడ్డి మాట్లాడుతూ.. దాదాపు 200 సంవత్సరాల క్రితం, మహిళలకు విద్య కు దూరంగా ఉన్న సమాజంలో ,అణగారిన వర్గాలలో చైతన్యం కలిగించడం కోసం తన భర్త మహాత్మా జ్యోతి బాపూలే సహాయంతో చదువుకొని దాదాపు 150 పాఠశాలలను స్థాపించి, మహిళా విద్య కోసం అహర్నిశలు కృషి చేసిన మహిళా ఉపాధ్యాయు రాలు సావిత్రి బాయి పూలే అని అన్నారు. అదేవిధంగా బాల్య వివాహాలు నిర్మూలించి,వితంతు పునర్ వివాహాలను ప్రోత్సహించినది అని అన్నారు.ఇంత గొప్ప కృషి చేసిన సావిత్రి బాయి పూలే చరిత్ర ,మరుగున పడి, ఆలస్యముగా వెలుగులోకి వచ్చినప్పటికీ, ఈరోజు దేశ వ్యాప్తంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు జరుపుకోవడం మహిళా స్వామ్యానికే గర్వకారణం అని హెచ్ ఎం వీరారెడ్డి అన్నారు. సమసమాజ నిర్మాణానికి, అభ్యున్నతికి, అభివృద్ధి కి మరింత పాటు పడే విధంగా మన మందరం సావిత్రి బాయి బాటలో పయనించాలని పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం కళ్లెం వీరారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం లో మహిళా ఉపాధ్యా యులు స్వరూప, దీప, షెయనాబి, ఉపాధ్యా యులు గోపి, హరిక్రిష్ణ, క్రిష్ణ, మోహనకృష్ణ,అంగన్ వాడీ టీచర్స్ ,ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలి



జనగామ టౌన్ జనవరి 3మేజర్ న్యూస్ సూర్యఈరోజు హైదరాబాద్ లో మంత్రి సచివాలయంలో నంగారాభేరి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాలోత్ రామన్న నాయక్ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్  ని కలిసి ఫిబ్రవరి 15 నాడు సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని అదేవిధంగా చెవ్వల డిక్లరేషన్ అమలు చేయాలని మంత్రి కి విన్నవించడం జరిగింది స్పందించిన మంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  దృష్టి కి తీసుకుపోయి అమలు చేపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది

## హనుమత్‌పురిలో థథిస్నానాభిషేకం

### – ఈనెల 6న పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



భీమదేవరపల్లి, జనవరి 03 (మేజర్ న్యూస్ సూర్య):భీమదేవరపల్లి మండలంలోని కొప్పూరు గ్రామం హనుమత్‌పురి (గద్దల బండ) వద్ద ఉన్న పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 6న ప్రత్యేక థథిస్నానాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు కాసం రమేష్ గుప్త తెలిపారు. ఈ సందర్భంగా 1100 కిలోల పెరుగుతో మంత్రోచ్చారణల నడుమ థథిస్నానాభిషేకం (మన్య సూక్త విశేష అభిషేకం) నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ విశేష కార్యక్రమానికి తోగుట్ట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని శనివారం ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రత్యేక పూజల అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి ఆలయానికి రావాలని ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బొజ్జపురి అశోక్ ముఖర్జీ, గద్ద సమ్మయ్య, గద్ద సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా తైక్వాండో విద్యార్థికి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం డీసీపీ సీఐల ప్రశంసలు








జనగామ టౌన్ జనవరి 3మేజర్ న్యూస్ సూర్య జనగాం జిల్లా, నెల్లుట్ల గ్రామానికి చెందిన బోజ్జం కుమార్ కుమారుడు, లెఫ్టినెంట్ బోజ్జం సాకేత్ కుమార్,  అసోసియేట్ ఎన్సీసీ అధికారి (ఏఎన్ఓ) జాతీయ స్థాయి తైక్వాండో ఈవెంట్‌లో విశేష ప్రతిభ కనబరిచి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సాధించారు. 10 రాష్ట్రాల నుంచి 927 మంది పాల్గొన్న ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో, ఆయన భాగస్వామ్యంతో 8,55,460 రౌండ్‌హౌస్ కిక్స్ పూర్తి చేయడం ద్వారా ఈ ఘనత సాధించారు.ఈ విజయానికి గుర్తింపుగా నేడు డీసీపీ రాజా మహేంద్ర నాయక్ సీఐ సత్యనారాయణ రెడ్డి, ఎస్ఐ చెన్నకేశవులు , లెఫ్టినెంట్ బోజ్జం సాకేత్ కుమార్‌ను ప్రశంసించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కఠినమైన శిక్షణ, నిరంతర కృషితో విద్యార్థులను విజయపథంలో నడిపిస్తున్న కోచ్ అబ్బాస్‌ను డీసీపీ రాజా మహేంద్ర నాయక్  మరియు సీఐ సత్యనారాయణ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ విజయం జనగాం యువతకు క్రీడలు మరియు జాతీయ సేవ పట్ల మరింత ప్రేరణగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.అదేవిధంగా ఎం.డి. అజహారుద్దీన్ మాట్లాడుతూ, యువత ఎప్పుడూ క్రీడలపై దృష్టి సారించి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, తల్లిదండ్రులు మరియు దేశానికి గర్వకారణంగా నిలవాలని తెలియజేశారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



దేవరుప్పుల జనవరి 03 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి గ్రామ హరిజన కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు బాస్కుల అంజయ్య ఆధ్వర్యంలో శనివారం రహదారి భద్రత ప్రతిజ్ఞ చేసి సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కొండ ఊర్మిళ – మల్లారెడ్డి పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారిని పాఠశాల సిబ్బంది శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే దేశంలో తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా సమాజంలో విద్య అభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివి అని, ముఖ్యంగా బాలికల విద్య కోసం ఆమె ఎదుర్కొన్న కష్టాలు, త్యాగాలు నేటి తరానికి మార్గదర్శకమని, పేర్కొన్నారు. విద్య ద్వారానే సమాజం ముందుకు సాగుతుందని సావిత్రిబాయి పూలే చూపిన మార్గంలో నడుచుకుంటూ, విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ఆకాంక్షించారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థులు చదువులో రాణించి భవిష్యత్తులో సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో గుంటి కళావతి టి.వేణు రాపాక శ్రీశైలం కె. రాములు జె. చంద్రయ్య ఎ. నర్సయ్య పి. ప్రవీన్ జె. మోహన్ ఎం. రవి ఎం. యాదగిరి బుచ్చి రాములు అంగన్వాడీ టీచర్ శ్రీలత పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రామ పెద్దలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా పంపిణీ



కేసముద్రం,జనవరి 3, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలంలోని రెండు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ప్రైవేటు డీలర్ల ద్వారా కేసముద్రం మండల రైతులకు గ్రామాల వారిగా రైతు భరోసా పోర్టల్ నుంచి రైతుల లిస్టులు ఒక రోజు ముందు గ్రామాలకు పంపించి శనివారం సుమారు 2844 బస్తాలను రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పంపిణీ చేశారు. కేసముద్రం మండల లోని వివిధ యూరియా పంపిణి సెంటర్ల ను కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న పంపిణి విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న మాట్లాడుతూ.. రైతులు ఎవరు యూరియా కోసం ఆందోళన చెంద వద్దని ,మండలానికి కావలసిన యూరియా రైతులకు విడతలవారీగా తెప్పించి పంపిణీ చేయడం జరుగుతుందని, రైతులు ఎవరు అధైర్య పడవద్దని సూచించారు. అదేవిధంగా మహబూబాబాద్ జిల్లా యూరియా డిస్ట్రిబ్యూషన్ యాప్ ద్వారా పంపిణీ చేసే విధానంలో రెండో విడతలో ఉన్నందున త్వరలో యాప్ అందుబాటులోకి వస్తుందందున కేసముద్రం మండలంలోని ప్రతి రైతు గూగుల్ ప్లే స్టోర్ నుండి యూరియా బుకింగ్ యాప్ డౌన్లోడ్ చేసుకొని అప్డేట్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న సూచించారు. సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ సిబ్బంది, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవోలు, వ్యవసాయ విస్తరణ అధికారులు,జిపిఓ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



దేవరుప్పుల జనవరి 03 మేజర్ న్యూస్ (సూర్య):కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు దేవరుప్పుల మండలంలోని నీర్మాల గ్రామంలో ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఈ సందర్భంగా మహిళా విద్యకు ఆద్యురాలైన సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే సమాజంలో మహిళా విద్య కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆమె ఆశయాలు నేటి తరం తప్పనిసరిగా ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాబాక సత్యనారాయణ, ఎస్సీ, బీసి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు, కాడబోయిన గణేష్, భూక్య సజ్జన్ నాయక్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు బోనగిరి యాకస్వామి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, రెడ్డిరాజుల రమేష్, ఎన్ఎస్యూఐ అధ్యక్షుడు కొంగర ఉమేష్, నీర్మాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం
### - సర్పంచ్ కుమారస్వామి



భీమదేవరపల్లి, జనవరి 03 (మేజర్ న్యూస్ సూర్య):భీమదేవరపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మాచర్ల కుమారస్వామి ఆధ్వర్యంలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, మహోనీయ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సర్పంచ్ మాచర్ల కుమారస్వామి మాట్లాడుతూ, బాలికల విద్య అభివృద్ధికి సావిత్రిబాయి పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. మహిళలపై ఉన్న సామాజిక ఆంక్షలను ఎదిరిస్తూ విద్యను ఆయుధంగా చేసుకొని సమాజ మార్పుకు బాటలు వేసిన మహోనీయురాలని కొనియాడారు. వితంతు మహిళలకు ఉపాధి కల్పన కోసం కృషి చేయడమే కాకుండా, అప్పట్లోనే పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టిన దార్శనికులు పూలే దంపతులని గుర్తు చేశారు. వారి ఆశయాలను నేటి తరాలు స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రాజు, వార్డు సభ్యులు ప్రేమలత, లలిత, అశోక్, శ్యామ్, వెంకటేశ్వర్లు, విజయ, సంధ్యతో పాటు గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యార్థులు లక్ష్యం పెట్టుకుని చదువాలి
### - రైల్వే సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ గౌడ్



కేసముద్రం,జనవరి 3, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలం ఉప్పరపల్లిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బుర్ర సాయిలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం పాఠశాలలోని 120 విద్యార్థులకు స్పోర్ట్ డ్రెస్ లు పంపిణి చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఖమ్మంకు చెందిన మాయ మస్తాన్ మ్యాజిక్ షో విద్యార్థులను అలరించింది. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు సహకరిం చాలని ప్రభుత్వ ఉపాధ్యా యులు కోరారు. ఈ సందర్బంగా పేపర్ చేసిన ప్రత్యేక సమావేశంలో రైల్వే సర్కిల్ ఇన్స్ పెక్టర్ బుర్ర సురేష్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యంతో చదువాలని ఎన్ని కష్టాలు ఎదురైనా అనుకున్నది సాధించే వరకు ముందుకు సాగాలని అన్నారు. గ్రామంలో విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ అందేలా గ్రామంలోని ప్రభుత్వ ఉద్యోగులం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎర్రుపల సునీతకుమారస్వామి, ఉప సర్పంచ్ ఆవుల ఐలయ్య, మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి,మజ్దూర్ యూనియన్ వరంగల్ బ్రాంచ్ సెక్రెటరీ ఆవుల యుగంధర్ యాదవ్, జోగు డాంగయ్య, శ్రీరామోజు మహేశ్వరచారి, శాగంటి శ్రీనివాస్, వత్సాల సాంబయ్య,గోపి నాథ్, సంపత్, నూకల వెంకటేశ్వర్లు, అనిల్, సందీప్, విజేందర్, శ్రీనివాస్, జ్యోతి, బాలకుమార్, మంద ప్రవీణ్, వినోద్ రాజు, సురేష్,ఎర్రుపల మహేందర్, ఎస్సల్ల రాజు, మద్ది దేవేందర్, అరుణ, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గట్లనర్సింగాపూర్లో ముగ్గుల పోటీలు



భీమదేవరపల్లి, జనవరి 03 (మేజర్ న్యూస్ సూర్య):భీమదేవరపల్లి మండలంలోని గట్లనర్సింగాపూర్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శనివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో 25 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ నెల 6వ తేదీన జరగనున్న మండల స్థాయి ముగ్గుల పోటీలకు గ్రామం నుంచి ఐదుగురిని ఎంపిక చేశారు. కుక్కమూడి ఐశ్వర్య, సట్ల మౌనిక, వోడ్నాల శ్రీవిద్య, కోతి సుస్మిత, బొల్లంపల్లి ప్రణితలు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు.మండల స్థాయి పోటీలకు ఎంపికైన వారికి గ్రామ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ చీరలను బహుమతిగా అందజేశారు. పోటీల్లో పాల్గొన్న మిగిలిన వారందరికీ పెన్నులను ప్రోత్సాహక బహుమతులుగా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గుడికందుల మధు, గ్రామ వార్డు సభ్యులు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు, వీఓ సంఘాల సీఏలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వినతి పత్రం అందజేత



కురవి,జనవరి 3,మేజర్ న్యూస్ (సూర్య):పిల్లిగుండ్ల తండా గ్రామ ప్రజల సౌకర్యార్థం ప్రత్యేక ప్రభుత్వ రేషన్ షాపు ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచ్ బానోత్ రమేష్ నాయక్ శనివారం గ్రామ పెద్దలతో కలిసి కురవి తహసీల్దార్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ.., మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలో నూతనంగా ఏర్పాటైన పిల్లిగుండ్ల తండా గ్రామ పంచాయతీ ప్రజలు రేషన్ బియ్యం కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తాట్యా తండాలో ప్రభుత్వ రేషన్ షాపు ఉండటంతో పిల్లిగుండ్ల తండా ప్రజలు అక్కడికి వెళ్లాల్సి వచ్చేదని, మధ్యలో రైల్వే ట్రాక్ ఉండటంతో వృద్ధులు, వికలాంగులు, మహిళలు తీవ్ర ప్రమాదాలను ఎదుర్కొంటూ రేషన్ తీసుకువెళ్లాల్సి వచ్చిందని తెలిపారు. రైల్వే ట్రాక్ దాటే క్రమంలో పలుమార్లు ప్రమాదాలు చోటుచేసుకున్నాయని గుర్తు చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పిల్లిగుండ్ల తండాకు ప్రత్యేకంగా ప్రభుత్వ రేషన్ షాపు మంజూరు చేసి ప్రజలను ఆదుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రామావత్ నీల గోపి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు భూక్య సోమల, నాయకులు భూక్య బక్షా నాయక్, భూక్య కృష్ణ, భూక్య శివ, భూక్య లింగ, లూనావత్ సురేష్, లూనావత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలు



లింగాలఘణపురం జనవరి 3 మేజర్ న్యూస్ (సూర్య) : సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలు ఎస్పీఆర్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సావిత్రీ బాయి పూలే వారి జీవితం, సమాజ సేవలు, మహిళా విద్యాభివృద్ధికి వారు చేసిన కృషి, అలాగే వారి సంస్కరణాత్మక ఆలోచనలపై విస్తృతంగా చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కూడా చురుకుగా పాల్గొని, సావిత్రీ బాయి పూలే గారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిరువెల్ల ప్రభాకర్, శోభ, అరుణ్ కుమార్, జీవన్ రెడ్డి, రజినీకాంత్, సాయిరాం, మరియు ఉపాధ్యాయవిద్యార్థి బృందం పాల్గొన్నారు.

# డా. పి.వి. రంగారావు గురుకులానికి రూ.70 వేల విలువైన ఫర్నీచర్ అందజేత

### - వంగరలో పి.వి. ప్రభాకర్ రావు సేవా కార్యక్రమం



భీమదేవరపల్లి, జనవరి 03 (మేజర్ న్యూస్ సూర్య):భారతరత్న దివంగత మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు స్వస్థలం వంగర గ్రామంలోని డా. పి.వి. రంగారావు బాలికల గురుకుల పాఠశాల సైన్స్ ల్యాబ్‌లకు పి.వి. గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ పి.వి. ప్రభాకర్ రావు రూ.70 వేల విలువైన ఫర్నీచర్‌ను శనివారం అందజేశారు. గత డిసెంబర్ 2న వ్యక్తిగత పనుల నిమిత్తం వంగర వచ్చిన సందర్భంగా ఆయన ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన సోదరి ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, సోదరుల కుమారులు పి.వి. శరత్, పి.వి. మదన్ మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల స్థాపన వెనుక ఉన్న ఉద్దేశాలను ప్రభాకర్ రావు వివరించారు. రాష్ట్రంలో డా. రంగారావు విద్యామంత్రిగా ఉన్న సమయంలో పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించాలనే సంకల్పంతో ఈ ఆశ్రమ పాఠశాల ప్రారంభమైందని తెలిపారు. గత 30 ఏళ్లుగా అనేక మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభతో వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో కొనసాగుతున్నారని పేర్కొన్నారు. పాఠశాల భవనాల కోసం స్వంత భూమిని అందజేసిన డా. రంగారావును 'ఆశ్రమ పాఠశాల మానసపుత్రిక'గా ఆయన అభివర్ణించారు.ప్రభుత్వం ద్వారా ప్రయోగశాల పరికరాలు అందినప్పటికీ ఫర్నీచర్ లేకపోవడంతో ల్యాబ్‌లు పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి రాలేదని పాఠశాల ప్రిన్సిపాల్ అఫ్రీన్ సుల్తానా, ప్రభాకర్ రావు దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన వెంటనే ఫర్నీచర్ అందజేస్తానని హామీ ఇచ్చి రూ.70 వేల విలువైన ఫర్నీచర్‌ను సమకూర్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గజ్జల సృజన రమేష్, మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ రమేశ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటరెడ్డి, బుచ్చిరెడ్డి, సతీష్, అశోక్, తిరుపతి రెడ్డి, లక్ష్మీకాంతరావు, చంద్రారెడ్డి, సతీష్ రెడ్డి ఉన్నారు.

## చిందు యక్షగాన కళాకారుడు గడ్డం సోమరాజు బృందానికి దక్కిన సాంస్కృతిక ప్రదర్శన అవకాశం



దేవరుప్పుల జనవరి 03 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చిందు యక్షగానం కళాకారుడు గడ్డం సోమరాజు బృందం రాష్ట్రపతి భవన్ లో ప్రదర్శించే తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే కళా ప్రదర్శనకు గడ్డం సోమరాజు చిందు యక్షగాన కళాబృందానికి అవకాశం రావడం అరుదైన అవకాశం అని గడ్డం సోమరాజు అన్నారు. ఈ కళా ప్రదర్శనలో రాసాల ప్రభాకర్ గడ్డం రజితాద్రి సారంగపాణి గడ్డం శ్రీపతి పిల్లిట్ల మహేశ్వర్ పిల్లిట్ల చక్రపాణి చింతల చెరువు లక్ష్మయ్య గడ్డం స్పందన గడ్డం మురళీకృష్ణ గడ్డం యాకయ్య వెంకటాద్రి కుమార్ మురళి మొత్తం 15 మంది సభ్యులతో రాష్ట్రపతి భవన్లో ప్రదర్శన సాగుతుందని తెలిపారు.

## బార్‌లో దొంగతనం చేసిన నిందితుని అరెస్టు చేసిన పోలీసులు



జనగామ టౌన్ జనవరి 3మేజర్ న్యూస్ సూర్యజనగామ టౌన్ తేదీ ఒకటో తారీకు రోజున అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని దొంగలు వినాయక బార్ వెనక డోర్ పగలగొట్టి బార్ లోకి వెళ్లి లిక్కర్ బాటిళ్ళు మరియు కౌంటర్లో ఉన్న డబ్బులు దొంగలించరని ఫిర్యాదుదారుడు అయిన కొండం ప్రమోద్ రెడ్డి దరఖాస్తు ఇవ్వగా ఎస్ఐ యమ్ భరత్ జనగామ కేసు రిజిస్టర్ చేసి, నిందితుడు అయినటువంటి అడ్డగట్ల జగదీష్ అలియాస్ సింగారెడ్డి జగదీష్ తండ్రి భాస్కర్ వయసు 25 సంవత్సరాలు కులం మాదిగ వృత్తి పెయింటింగ్ నివాసం దేశాయిపేట,చిన్న వడ్డేపల్లి చెరువు దగ్గర, వరంగల్ కు చెందిన వ్యక్తి ని జనగామ చౌరస్తా వద్ద అరెస్ట్ చేసి అతన్ని రిమాండ్ కు పంపనైనది. నిందితున్ని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్సై ఎమ్ భరత్ కానిస్టేబుల్ కరుణాకర్,కృష్ణ ,సాగర్, అనిల్ లను డీసీపీ జనగామ మరియు ఏసిపి అభినందించారు.

## చదువు కోసం పోరాడిన అక్షర జ్యోతి సావిత్రిబాయి పూలే

### – కల్వల జడ్పీ హైస్కూల్ హెచ్ఎం బండారు నరేందర్



కేసముద్రం,జనవరి 3, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలం కల్వల గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు పాఠశాల ప్రధానోపాధ్యా యులు బండారు నరేందర్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ మాట్లాడుతూ.. సావిత్రి బాయి పూలే మధ్య యుగపు చీకటి రోజులలో సమాజం అందాకారంలో బంధించబడి పరిస్థితులు ఉన్న రోజులవి అన్నారు. మూడవిశ్వాసాలతో, సాంఘిక దురాచారాలతో వెలుగొందితూ స్త్రీలకు చదువుకునే అవకాశం లేక, స్త్రీలు అనగదొక్క బడుతున్న కాలంలో తన భర్త జ్యోతిబా పూలే సహకారంతో చదువుకొని భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయు రాలిగా పేరు గాయించింద ని పేర్కొన్నారు. సావిత్రి బాయి పూలే 1848లో పూణేలో మొదటి బాలిక పాఠశాలలను స్థాపించిందని, స్త్రీ విద్యకు పునాది వేశారని,పుస్తకం పట్టిన చేతులు భవిష్య త్తును మార్చగలరని, అందాకారాన్ని చీల్చిన విద్యా దీపం అని కొనియాడారు. సావిత్రిబాయి పూలేను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థినీలంతా బాగా చదువుకొని సమాజ సేవలో నిమగ్నం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులైన కే. పార్వతి, రాధాదేవి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం బి. సత్యనారాయణ, తండ సదానందం, వేముల నాగేందర్, రాగి బిక్షపతి, మహంకాళి యాకాంబరం, వి.రాజేంద్ర చారి, బి బాలాషోరెడ్డి, కే.రాములు, ఎం శ్రీనివాస్, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎస్ ఏ కొప్పుల శంకర్, కే.పార్వతి, ఎండి జుబేర్ అలీ, ఓడపల్లి రాము, జి.నాగరాజు, ఏ. లింగయ్య, ఎస్.సునీల్, ఎస్ రాధాదేవి,లక్ష్మీ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల చేతిలోనే విద్యార్థుల భవిష్యత్తు





పర్వతగిరి (జనవరి 3) సూర్య న్యూస్ : సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందని పర్వతగిరి ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్ అన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు వారి చేతుల్లోనే ఉందని అన్నారు. పర్వతగిరి కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు స్వేరోస్ ఆధ్వర్యంలో సత్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న పర్వతగిరి సర్పంచ్ చీదురు శంకర్ మాట్లాడుతూ ప్రతిభకు పేదరికం ఎప్పుడూ అడ్డు కాదని అమ్మాయిలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా పాల్గొన్న పర్వతగిరి ఎంఈఓ బిక్షపతి పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నవీన్ గారు సీనియర్ ఉపాధ్యాయులు పాక రమేష్ బాబు మాట్లాడుతూ చదువు ద్వారా మాత్రమే పేదరికాన్ని జయించగలమని అన్నారు. ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఎదురైనా భయపడకుండా ముందుకు పోవాలని విద్యార్థినులకు సూచించారు. స్వేరోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు సిద్దు, గర్ల్స్ కన్వీనర్ తేజస్విని, అధికార ప్రతినిధి జయరాజ్ లు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళల విద్య కొరకు అందించిన సేవలను వివరించారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో పనిచేయుచున్న మహిళా ఉపాధ్యాయులందరికీ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీఆర్ పి శ్రీనివాస్ గారు స్వేరోస్ నాయకులు గౌతం, విజయ్, ప్రవీణ్ కేజీబీవీ విద్యార్థినిలు పాల్గొన్నారు.

## లింగాలఘణపూర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుకు 'రాష్ట్ర స్థాయి సావిత్రిబాయి పూలే' పురస్కారం

### – ప్రధానోపాధ్యాయురాలు మర్త



లింగాలఘణపూర్ జనవరి 3 మేజర్ న్యూస్ (సూర్య) : దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు క్రాంతిజ్యోతి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల సందర్భంగా, లింగాలఘణపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మర్త రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన అధికారిక కార్యక్రమంలో వారు ఈ అవార్డును అందుకున్నారు. విద్యారంగంలో సావిత్రిబాయి పూలే ఆశయాలకు అనుగుణంగా కృషి చేస్తూ, పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, విద్యార్థుల నమోదు పెంపు మరియు వినూత్న బోధనా పద్ధతులను అమలు చేసినందుకు గాను ఈ గౌరవం దక్కింది. రాష్ట్ర ప్రభుత్వం, సావిత్రి భాయి పులే ఫౌండేషన్ ప్రతినిధులు ఈ పురస్కారాన్ని అందజేసి వారిని ఘనంగా సన్మానించారు.